RNI No.TELTEL/2005/16755
# ప్రజాబలం
PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక
Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers



హైదరాబాద్ 23 జూన్ 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:21

# అన్ని వసతులతో ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను అభివృద్ధి చేయండి...

**కార్గో.. ఎంఆర్‌వో వసతులు కల్పించాలి...**
**హ్యాంగర్ ఏర్పాటుకు అత్యంత అనుకూలం..**
**దేవరకద్రలో డీఆర్‌డీవో ప్రాజెక్టు మంజూరు చేయండి..**
**రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి**
**గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు భూములు బదలాయించినందుకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం**



ఢిల్లీ: భారత వాయు సేన (IAF) ఆధ్వర్యంలో నిర్మించనున్న ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను అన్ని వసతులతో అభివృద్ధి చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని రక్షణ శాఖ కార్యాలయం కర్తవ్య భవన్‌లో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయింపు అంశాల్లో పూర్తిగా సహకరిస్తామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఆదిలాబాద్‌లో భారతీయ వాయు సేన ఆధ్వర్యంలో రానున్న ఎయిర్‌పోర్ట్ దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందున, దానిని భారీగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకరిస్తామని రక్షణశాఖ మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. భారత వాయుసేన టెర్మినల్‌తో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్‌తో పాటుగా కార్గో, ఎంఆర్‌వో (MRO), హ్యాంగర్ (HANGAR) సౌకర్యాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఇటీవల మధ్య ఆసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్‌లైన్స్ తమ హ్యాంగర్స్‌ను ఏర్పాటు చేసుకోవడానికి సరైన ప్రదేశాలను అన్వేషిస్తున్నాయని, హ్యాంగర్ ఏర్పాటుకు ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అత్యంత అనుకూలమైనందున ఆ దిశగా అభివృద్ధి చేయాలని రక్షణ శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. తమ కీలకమైన ప్రాజెక్టు ఏర్పాటుకు డీఆర్‌డీవో/డీఆర్‌డీఎల్ మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర సమీప ప్రదేశాన్ని ఎంపిక చేసుకున్నందున ఆ ప్రాజెక్ట్‌ను త్వరగా మంజూరు చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ వికాస్‌రాజ్, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కే.ఎస్.శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, స్పెషల్ సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

# సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి

**జిల్లాకో మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి అమలుకు యోచన**
**ఏడాది కాలంలో 3.65 లక్షల పాస్‌బుక్‌ల జారీ**
**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్: రైతు భూమికి చట్టబద్ధమైన రక్షణ, స్పష్టమైన హక్కులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఢ పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు.

మిగతా 2లో

## రైల్వే శాఖ మంత్రితో చర్చలు సానుకూలంగా సాగాయి..

**ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**
**రేపు కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి ఖట్టర్‌తో భేటీ**







ఢిల్లీ: హైదరాబాద్ మెట్రోకు IRFC నుంచి రుణం విషయమై రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో చర్చలు సానుకూలంగా జరిగాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీలో రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో సోమవారం రాత్రి సీఎం భేటీ అయ్యారు. అనంతరం సీఎం విలేకరులతో మాట్లాడారు. రైల్వే మంత్రితో చర్చలు సానుకూలంగా సాగాయన్నారు. ఈ అంశంపై కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో మంగళవారం ఉదయం భేటీ అవుతామని సీఎం వెల్లడించారు.

# వర్షాకాలంలో ప్రజల భద్రతే ప్రాధాన్యంగా ఆర్‌అండ్ బి అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేయాలి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**వరదల సమయంలో తక్షణ స్పందన కోసం ఆర్‌డబీ శాఖ ప్రత్యేక స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(SOP)అమలు**
**వరద ముప్పు ప్రాంతాల్లో అధికారులు పూర్తి అప్రమత్తతతో పనిచేయాలి**
**అత్యవసర పరిస్థితుల కోసం యంత్రాలు, సామగ్రిని ముందుగానే సిద్ధం చేయాలి**
**రెడ్ అలర్ట్ సమయంలో 24 గంటల పాటు క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలి**
**నష్టం జరిగిన 24 గంటల్లోపు పూర్తి నివేదికలు సమర్పించాలి**
**ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ నిబంధనల మేరకు నిధుల వినియోగానికి స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయి**
**ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ముందుగానే గుర్తించాలి**
**వాతావరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా వ్యవహరించాలి**
**వర్షాకాలంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆర్‌డబీ శాఖ పూర్తి సన్నద్ధంగా ఉంది**
**-- రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

హైదరాబాద్: రాష్ట్రంలో వర్షాకాలం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రహదారి రవాణా వ్యవస్థను నిరంతరం కొనసాగించడంతో పాటు, వరదల వల్ల రహదారులు, వంతెనలు, కల్వర్టులు తదితర మౌలిక సదుపాయాలకు కలిగే నష్టాన్ని తగ్గించేందుకు సమీక్ష నిర్వహించి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు..రాష్ట్ర రోడ్లు ఢ భవనాల శాఖ ప్రత్యేక స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ)ను విడుదల చేసినట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

ఇది వరకే తాను సమీక్షించిన అంశాల మేరకు ఆర్‌డబీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్థాయిల ఆర్ అండ్ బి అధికారులు పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని మంత్రి సూచించారు. జూన్ నుంచి అక్టోబర్ వరకు వర్షాకాలం ముగిసే వరకు సూపరింటెండింగ్ ఇంజినీర్ నుంచి అసిస్టెంట్ ఇంజినీర్ వరకు అన్ని స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

అత్యవసర పరిస్థితులను.. ఎదుర్కొనేందుకు జేసీబీలు, ఎక్స్కవేటర్లు, టిప్పర్లు, డీ-వాటరింగ్ పంపులు, ఇసుక సంచులు, కంకర, తారు, ఆర్‌సీసీ సామగ్రి, హెచ్‌డీపీఈ పైపులు తదితర అవసరమైన పరికరాలు, సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు.

రాష్ట్రంలోని వరద ప్రభావిత ప్రాంతాలు, ముంపు ప్రమాదం ఉన్న రహదారులు, వంతెనలు, కల్వర్టులు, కట్టల బలహీన ప్రాంతాలను ముందుగానే గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రతి ప్రమాదకర ప్రాంతానికి ప్రత్యామ్నాయ మార్గాలను ముందుగానే గుర్తించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

భారత వాతావరణ శాఖ (ఐఎండీ), తెలంగాణ డిజాస్టర్ ప్రివెన్షన్ అండ్ సేఫ్టీ పోర్టల్, తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ జారీ చేసే హెచ్చరికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని,పోలీస్,రెవెన్యూ,ఇరిగేషన్,విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి పేర్కొన్నారు.

భారీ వర్షాలు, వరదల కారణంగా రహదారులు దెబ్బతిన్న వెంటనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులోకి తీసుకురావాలని, వరద నీరు తగ్గిన వెంటనే తాత్కాలిక పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. నష్టం జరిగిన 24 గంటల్లోపు ఫోటోలు, జీపీఎస్ వివరాలతో నష్టం అంచనా నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.

ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన అత్యవసర పనుల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా ఇంజినీర్లకు అప్పగించిన అధికారాల మేరకు తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. వరదల కారణంగా చేపట్టే పునరుద్ధరణ పనుల వ్యయాన్ని ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఎంఎఫ్ నిబంధనల ప్రకారం నిర్వహించాలని పేర్కొన్నారు.

వర్షపాతం తీవ్రతను బట్టి రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్,ఎల్లో,ఆరెంజ్, రెడ్ కలర్-కోడ్ ఆధారిత హెచ్చరిక వ్యవస్థను అమలు చేయనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

**204మీ.మీ వర్షం నమోదైతే రెడ్ అలెర్ట్:**

24 గంటల్లో 64.5 మిల్లీమీటర్ల కంటే తక్కువ వర్షపాతం నమోదైతే గ్రీన్ అలర్ట్ కింద సాధారణ పర్యవేక్షణ కొనసాగిస్తూ యంత్రాలు, సామగ్రి సిద్ధంగా ఉన్నాయో లేదో నిర్ధారించాలని సూచించారు. 64.5 నుంచి 115 మిల్లీమీటర్ల మధ్య వర్షపాతం నమోదయ్యే యెల్లో అలర్ట్ పరిస్థితుల్లో సున్నితమైన ప్రాంతాలను సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్లు (ూజుజులు) ప్రత్యక్షంగా సందర్శించి, కాంట్రాక్టర్లు అత్యవసర సేవలకు సిద్ధంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. 115 నుంచి 204 మిల్లీమీటర్ల మధ్య వర్షపాతం నమోదయ్యే ఆరెంజ్ అలర్ట్ సమయంలో ూజుజులు క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉండగా, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (జుజులు) ప్రత్యక్ష పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు. 204 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదయ్యే రెడ్ అలర్ట్ పరిస్థితుల్లో ూజులు, ూజుజులు,జుజు లు 24 గంటల పాటు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సహాయక చర్యలను సమన్వయం చేయాలని, పరిస్థితులపై వెంటనే సూపరింటెండింగ్



ఇంజినీర్ (ూజు)కు,ఆపై సి.ఈ లకు సమాచారం అందించాలని మంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ ఆర్ అండ్ బి ప్రధాన కార్యాలయంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సెంటర్ కు ఈ వర్షాకాలంలో రోజువారీ పరిస్థితుల నివేదికలు తప్పనిసరిగా సమర్పించాలని, నష్టం జరగకపోయినా 'నిల్ రిపోర్ట్' ఇవ్వాలని ఆదేశించారు.

# డీటీవో వెంకన్న మృతిపట్ల సీఎం రేవంత్ సంతాపం



హైదరాబాద్ భూపాలపల్లిలో విధి నిర్వహణలో ఉన్న డీటీఓ ఎం. వెంకన్న మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి వెంటనే నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి రవాణా శాఖ జాయింట్ కమిషనర్ను ఆదేశించారు. వెంకన్న కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు.

ప్రజాబలం

23 జూన్ 2026 మంగళవారం

# విరాళాల వివాదం

అయోధ్య వేర్వేరు సందర్భాల్లో దేశ విదేశాల దృష్టిని ఆకర్షించింది. అయితే ఈసారి కారణం ఆలయ ఉద్యమం, దాని వైభవం లేదా భక్తుల రద్దీ కాదు.శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ పనితీరు, ఆలయ విరాళాల చుట్టూ తలెత్తుతున్న తీవ్ర అవకతవకల ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి.సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ రామ్ జన్మభూమి ట్రస్ట్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు చేశారు.ట్రస్ట్ కళ్లముందే ఆలయ విరాళాలు, కానుకల లెక్కల్లో పెద్ద ఎత్తున తేడాలు జరిగాయని, రామాలయ కానుకల నుంచి కోట్ల రూపాయలు మాయమయ్యాయని ఆయన ఆరోపిస్తున్నారు.ఆయనతో పాటు కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలతో పాటు స్థానిక మాజీ కరసేవకుడు సంతోష్ దూబే, బీజేపీ నాయకుడు డాక్టర్ రజనీశ్ సింగ్ తదితరులు ఈ అవకతవకలను ప్రస్తావిస్తూ జవాబుదారీతనం ఉండాలని డిమాండ్ చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం ప్రస్తుతం ఈ ఆరోపణలపై విచారణ సాగిస్తోంది. అయితే, ఈలోగా అయోధ్య స్థానికులు, ఇక్కడికి వచ్చే భక్తులలో తీవ్ర నిరాశ, ఆగ్రహం స్పష్టంగా కనిపిస్తున్నాయి.కోట్లమంది నమ్మకం, త్యాగాల ఫలితంగా నిర్మితమైన ఆలయం చుట్టూ ఇలాంటి ఆర్థిక ఆరోపణలు రావడంపై భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీన్ని అయోధ్యకు మచ్చ తెచ్చే అంశంగా భావిస్తే, మరికొందరు పారదర్శకత కోసం విచారణ అవసరమని అంటున్నారు.ఈ వివాదాలన్నింటికీ కేంద్ర బిందువుగా మారిన శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌లో జనరల్ సెక్రటరీ, విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షుడైన చంపత్ రాయ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.2020 ఫిబ్రవరిలో అయోధ్య కేసులో సుప్రీంకోర్టు తీర్పు తర్వాత, న్యాయస్థానం ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది. 15 మంది సభ్యులతో కూడిన ఈ ట్రస్ట్‌లో అధ్యక్షుడిగా మహంత్ నృత్య గోపాల్ దాస్, కోశాధికారిగా స్వామి గోవింద్ దేవ్ గిరి, సీనియర్ న్యాయవాది కె. పరాశరన్, డాక్టర్ అనిల్ మిశ్రా, కామేశ్వర్ చౌపాల్, మహంత్ దినేంద్ర దాస్ సహా పలువురు మత, సామాజిక ప్రతినిధులు ఉన్నారు.ట్రస్ట్ జనరల్ సెక్రటరీగా ఉన్న చంపత్ రాయ్.. దీని రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షించే అత్యంత కీలకమైన అధికారి. ఆలయ నిర్మాణ ప్రాజెక్టు, విరాళాలు–కానుకల నిర్వహణ, అధికారిక సంప్రదింపుల బాధ్యత ఆయనపైనే ఉండటంతో మీడియా ప్రతినిధులు ఆయన సమాధానం కోసం ప్రయత్నిస్తున్నారు.ఇటీవల విడుదల చేసిన ఒక వీడియోలో చంపత్ రాయ్ ఈ ఆరోపణలను ఖండించారు.“ శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్రం తన వివిధ పనులకు సంబంధించి సమయానుసారం ఆడిట్ నిర్వహిస్తూనే ఉంటుంది. హుండీ కౌంటింగ్ రూమ్ ఆడిటింగ్‌ను రామాలయ తీర్థ క్షేత్ర ట్రస్టీలు, కార్యకర్తలు, స్టేట్ బ్యాంక్ ఉద్యోగులు కలిసి చేస్తారు. ఈ ప్రక్రియ చాలా రోజుల పాటు సాగుతుంది. ప్రస్తుతం ఆ పనే జరుగుతోంది. ఇప్పటివరకు ఎలాంటి తప్పులూ మా దృష్టికి రాలేదు” అన్నారు.చంపత్ రాయ్‌ను సంప్రదించడానికి ప్రయత్నించినప్పటికీ ఎలాంటి స్పందనా రాలేదు. ఆయన సాధారణంగా అయోధ్యలోని కరసేవక్ పురంలో నివసిస్తుంటారు. కానీ, మేం అక్కడికి వెళ్లినప్పుడు.. గత ఏడెనిమిది రోజులుగా, అంటే సిట్ దర్యాప్తు ప్రారంభమైనప్పటి నుంచి ఆయన ఆలయ ప్రాంగణంలోనే ఉంటున్నారని విశ్వహిందూ పరిషత్ సభ్యుడొకరు మాకు తెలిపారు.అయోధ్యలోని స్థానికులు, వ్యాపారులు, సంత్–మహంత్‌లు లేదా రామాలయంతో సంబంధం ఉన్న సామాజిక, మతపరమైన సంస్థల ప్రతినిధులు.. ఇలా వరితో మాట్లాడినా, వారిలో చాలామంది తాజా వివాదం విని తామేమీ ఆశ్చర్యపోలేదని చెప్పారు.గత కొన్నేళ్లుగా ఆలయం, ట్రస్ట్‌కు సంబంధించి రకరకాల వార్తలు, చర్చలు ఎప్పటికప్పుడు బయటకు వస్తూనే ఉన్నాయని, అందుకే ఈ ప్రశ్నలు తలెత్తడం తమకు కొత్తేమీ కాదని కొందరు అభిప్రాయపడ్డారు.అయితే చంపత్ రాయ్ పాత్రపై అభిప్రాయాలు భిన్నంగా ఉన్నాయి. అవకతవకల్లో చంపత్ రాయ్ వ్యక్తిగత ప్రమేయం ఉండే అవకాశం లేదని ఆయన మద్దతుదారులు నమ్ముతున్నారు.మరోవైపు, విమర్శకులు మాత్రం ఆయనకు తెలియకుండా ఇంత పెద్ద స్థాయిలో పొరపాట్లు జరగడం అసాధ్యమని వాదిస్తున్నారు. వ్యక్తిగత నిజాయితీ ఎలా ఉన్నా, సంస్థలో జరిగే వాటికి ఆయనే జవాబుదారీ వహించాలని స్పష్టం చేస్తున్నారు.ట్రస్ట్‌పై ఇలాంటి ఆరోపణలు రావడం ఇదే మొదటిసారి కాదు. జూన్ 2021లో అయోధ్యలో కొనుగోలు చేసిన ఒక భూమికి సంబంధించి ట్రస్ట్‌పై ఆరోపణలు వచ్చాయి.ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు దీనిపై స్పందిస్తూ.. ‘ఒక వ్యక్తి రెండు కోట్ల రూపాయలకు కొన్న భూమిని, ఆ ఒప్పందం జరిగిన కొద్ది నిమిషాలకే ట్రస్ట్ 18.5 కోట్ల రూపాయలు చెల్లించి కొనుగోలు చేసింది’ అని ఆరోపించారు.ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ఆ సమయంలో కాంగ్రెస్‌తో పాటు పలు ప్రతిపక్ష పార్టీలు కూడా ఈ విషయంలో పారదర్శకత ఉండాలని కోరాయి.అయితే, చంపత్ రాయ్, ట్రస్ట్ ఈ ఆరోపణలను తిరస్కరించారు. భూమి కొనుగోళ్లన్నీ పారదర్శకంగా జరిగాయని, చెల్లింపులన్నీ బ్యాంకింగ్ మార్గాల ద్వారానే చేశామని, మార్కెట్ ధర కంటే తక్కువకే ఆ భూమిని ట్రస్ట్ కొనుగోలు చేసిందని స్పష్టం చేశారు.ఈ ఆరోపణలు ‘తప్పుదోవ పట్టించేవిగా, ‘రాజకీయ దుర్బుద్ధితో కూడినవిగా’ ఉన్నాయని చంపత్ రాయ్ కొట్టిపారేశారు.కానీ, రాజకీయ పార్టీలు ఇప్పుడు మరోసారి ఈ అంశాన్ని తెరపైకి తెస్తున్నాయి. 2021లో కూడా ఈ ఆరోపణలపై విచారణ జరిగిందని, అయితే దాని వల్ల ఏమీ తేలలేదని సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు, అయోధ్య మాజీ ఎమ్మెల్యే పవన్ పాండే అంటున్నారు.ఆ విచారణ ఎలాంటిది, ఎవరు చేశారు, దాని వల్ల తేలిందేమిటి అనే విషయాలపై ఇప్పటివరకు ఎలాంటి కచ్చితమైన సమాచారం లభించలేదు.

# ఏళ్ల నిరీక్షణకు తెర... ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

## ప్రొబేషన్, ఇంక్రిమెంట్లు, సీనియారిటీపై చారిత్రాత్మక నిర్ణయం -- జిల్లాలకు సీసీఎల్ఏ స్పష్టమైన ఆదేశాలు





మన్నే బాలరాజ్ రాష్ట్ర కోశాధికారి


ఎడ్ల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి


మెట్టు రవీందర్. రాష్ట్ర అధ్యక్షులు

**హైదరాబాద్, జూన్ 22 నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** రికార్డ్ అసిస్టెంట్ల పోరాటానికి ఘన విజయంచివరికి న్యాయం గెలిచింది... ఉద్యోగుల ఆవేదనకు ప్రభుత్వం స్పందించింది... ఏళ్లుగా నిరీక్షిస్తున్న రికార్డ్ అసిస్టెంట్లు, అటెండర్లు, చైన్‌మెన్‌ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రొబేషన్ డిక్లరేషన్, వార్షిక ఇంక్రిమెంట్లు, సీనియారిటీ ఫిక్సేషన్ వంటి కీలక అంశాలపై ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను అంగీకరిస్తూ ప్రభుత్వం ఈ నెల 16న ఉత్తర్వులు జారీ చేయగా, తాజాగా సీసీఎల్ఏ అన్ని జిల్లాల కలెక్టర్లకు అమలు ఆదేశాలు పంపడం ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

దశాబ్దాలుగా వివక్షకు గురై, తమ హక్కుల కోసం ఎ ద ం ం ం చూస్తున్న వేలాది మంది ఉద్యోగులకు ఈ నిర్ణయం నిజమైన న్యాయం చేసినట్లైందని ఉద్యోగ సంఘాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వ సానుకూల వైఖరి, ఉద్యోగుల సమస్యలపై చూపిన చిత్తశుద్ధి పట్ల ఉద్యోగ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.ఈ విజయానికి తెలంగాణ రాష్ట్ర రికార్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాగిన నిరంతర ఉద్యమం ప్రధాన కారణమైంది. రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు రవీందర్ నాయకత్వంలో ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు అనేక దఫాలుగా వినతిపత్రాలు, సమావేశాలు, చర్చలు నిర్వహించడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది.

ప్రభుత్వ ఉత్తర్వులకు కొనసాగింపుగా సీసీఎల్ఏ నుంచి జిల్లాల కలెక్టర్లకు స్పష్టమైన అమలు ఆదేశాలు వెలువడటంతో ఇక ఉద్యోగుల హక్కులు కాగితాలకే పరిమితం కాకుండా ఆచరణలోకి రానున్నాయని ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా సీసీఎల్ఏ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల వెంకటేష్, రాష్ట్ర కోశాధికారి బాలరాజు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీను, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు షాదుల్లా తదితరులు పాల్గొని విజయోత్సవాలు నిర్వహించారు.

**రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు రవీందర్ మాట్లాడుతూ,**

“ఉద్యోగుల ఐక్యత, సంఘం నాయకత్వం చేపట్టిన నిరంతర పోరాటం, ప్రభుత్వ సానుకూల స్పందనే ఈ విజయానికి కారణం. వేలాది మంది ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పించే నిర్ణయం ఇది” అని అన్నారు.

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల వెంకటేష్ మాట్లాడుతూ,**

“ఇది ఒక్కరి విజయం కాదు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సభ్యుడు, ప్రతి జిల్లా నాయకుడు, ప్రతి ఉద్యమకారుడు చేసిన పోరాటానికి లభించిన ఫలితం. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం సంఘం మరింత బలోపేతంగా ముందుకు సాగుతుంది” అని పేర్కొన్నారు.

ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మరోసారి నిరూపణ

రికార్డ్ అసిస్టెంట్లు, అటెండర్లు, చైన్‌మెన్‌ల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ముందుకొచ్చిన తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ అనుకూల వైఖరిని మరోసారి చాటిందని ఉద్యోగ సంఘాలు కొనియాడుతున్నాయి. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు ముగింపు పలుకుతూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఉద్యోగ చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుందని ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

“పోరాటం ఫలించింది... న్యాయం జరిగింది... ప్రభుత్వం మాట నిలబెట్టుకుంది” అంటూ రాష్ట్రవ్యాప్తంగా రికార్డ్ అసిస్టెంట్లు సంబరాలు జరుపుకుంటున్నారు.

# సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి

మొదటి పేజీ తరువాయి సోమవారం నాడు రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు మాట్లాడుతూ భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన 2025 ఏప్రిల్ 14 నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 3.65 లక్షల పాస్‌బుక్‌లు జారీ చేసినట్లు వెల్లడించారు.

గతంలో పాస్‌బుక్ కోసం రైతులు నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితులకు ముగింపు పలుకుతూ రైతు దరఖాస్తు చేసిన వెంటనే పాస్‌బుక్ అందే విధంగా వ్యవస్థను పారదర్శకంగా, వేగవంతంగా రూపొందించామని చెప్పారు. రైతు ఒక్కసారి దరఖాస్తు చేస్తే తిరిగి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు.

భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా వ్యవసాయ భూముల క్రయవిక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ జత చేసే నిబంధనను ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఐదు మండలాల్లో పరిస్థితులను మంత్రిగారు సమీక్షించారు. ఈ విధానం విజయవంతంగా కొనసాగుతోందని అధికారులు వివరించగా, అక్కడి అనుభవాలు, సమస్యలను పరిగణనలోకి తీసుకుని త్వరలోనే రెండో దశలో ప్రతి జిల్లాకు ఒక మండలంలో అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

అలాగే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో మరింత వేగం పెంచాలని మంత్రి గారు ఆదేశించారు. మొత్తం 9.25 లక్షల సాదాబైనామా దరఖాస్తులలో, ఇప్పటివరకు ఆరు లక్షల దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలియజేశారు. మిగిలిన దరఖాస్తులకు వచ్చే 15 రోజుల్లో నోటీసులు జారీ పూర్తి చేయాలని, ఆ తర్వాత 30 రోజుల గడువు ముగిసిన వెంటనే అర్హులైన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.

గత ప్రభుత్వం సాదాబైనామా అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దరఖాస్తులు స్వీకరించినప్పటికీ వాటి పరిష్కారానికి 2020 ఆర్వోఆర్ చట్టంలో సరైన నిబంధనలు లేకపోవడం వల్ల వేలాది మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కానీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తమ ప్రభుత్వం నిబంధనలను సవరించి దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టిందని తెలిపారు.

## నేటి నుండి విత్తన మేళా-రైతులకు ఆహ్వానం:వ్యవసాయ అధికారి ప్రభావతి

రామడుగు మండలంలోని అన్ని రైతువేదికలలో రామడుగు దేశ్రాజుపల్లి వెదిర వెలిచాల రంగసాయి పల్లి గోపాలరావు పేట వేదికలలో ప్రభుత్వ నిర్ణయం మేరకు తేదీ 23 మంగళవారం నుండి తేదీ 30 మంగళవారం వరకు విత్తన మేళా నిర్వహించబడునని వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ మేళాలో ప్రభుత్వం సూచించిన మేరకు 7 సన్న రకాల సాంబ మసూరి తెలంగాణ సోనా హెచ్ఎంటి సోనా జై శ్రీరామ్ కూనారం సన్నాలు సిద్ధి కేఎన్ఎం 7715 వరి విత్తనాలు అందుబాటులో ఉంటాయని వ్యవసాయ అధికారి తెలిపారు .రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించబడింది.కావున రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తన మేళాలో పాల్గొని తమకు కావలసిన విత్తనాలను కొనుగోలు చేసుకోవలసిందిగా రామడుగు వ్యవసాయ అధికారి ప్రభావతి రైతులను కోరారు.

## చెత్తను వేర్వేరుగా వర్గీకరించి గ్రామపంచాయతీ ట్రాక్టర్‌కు అందించాలి

## గోపాల్ నగర్‌లో స్వచ్ఛ తెలంగాణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

;తాండూర్ ప్రతి ఇంటిలో ఉత్పత్తి అయ్యే తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్తతో పాటు ప్రత్యేక హానికరమైన వ్యర్థాలను వేర్వేరుగా వర్గీకరించి గ్రామపంచాయతీ ట్రాక్టర్‌కు అందించాలని గోపాల్ నగర్ సర్పంచ్ గాట్ల నర్సయ్య గ్రామ ప్రజలకు సూచించారు.తాండూర్ మండలంలోని గోపాల్ నగర్ గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ గాట్ల నర్సయ్య ఆధ్వర్యంలో గ్రామస్థులకు ఘనంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణపై ప్రజలకు వివరించి, చెత్తను సరైన విధంగా వర్గీకరించాల్సిన అవసరాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గాట్ల నర్సయ్య మాట్లాడుతూ, తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ వ్యర్థాలు, హానికరమైన వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం వల్ల వ్యర్థాల నిర్వహణ సులభతరం కావడంతో పాటు గ్రామ పరిశుభ్రత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రతి ఇంటి వద్ద నుంచే చెత్తను వర్గీకరించే అలవాటు పెంపొందించుకోవాలని, దీంతో పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించవచ్చని అన్నారు.అలాగే ఏ రకమైన చెత్తను ఏయే కంపోస్ట్ పిట్స్‌లో వేయాలో గ్రామస్థులకు ప్రాక్టికల్‌గా వివరించి అవగాహన కల్పించారు.

# ఆదిలీలఫౌండేషన్ ఆద్వర్యం లో యోగా డే

## ఆరోగ్యకరమైన శరీరం మరియు ఆత్మ ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం యోగాచార్య పింకీ చంద్ర







న్యూడిల్లిజూన్22 ; ఆరోగ్యకరమైన శరీరం మరియు ఆత్మ ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరమని యోగాచార్య పింకీ చంద్రఅన్నారున్యూఢిల్లీలోని మింటో రోడ్ కేంద్ర ప్రభుత్వ క్వార్టర్స్ కాంప్లెక్స్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 'ఆదిలీల ఫౌండేషన్' (న్యూఢిల్లీ) సహకారంతో మరియు యోగాచార్య పింకీ చంద్ర గారి అమూల్యమైన మార్గదర్శకత్వంలో, డాక్టర్ ఎస్. ఆదినారాయణ దీనిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయుష్ మంత్రిత్వ శాఖ మరియు ఇండియన్ యోగా ఇన్‌స్టిట్యూట్ తమ స్పాన్సర్‌షిప్ మరియు నిపుణుల మార్గదర్శకత్వాన్ని అందించాయి.

యోగాచార్య పింకీ చంద్ర మరియు ఆమె బృందం, అలాగే ప్రతిష్ఠాత్మక స్వచ్ఛంద సంస్థ 'ఆదిలీల ఫౌండేషన్' వ్యవస్థాపకులు మరియు జుజూా అయిన డాక్టర్ ఎస్. ఆదినారాయణ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆయుష్ మంత్రిత్వ శాఖ మరియు ఇండియన్ యోగా ఇన్‌స్టిట్యూట్ మద్దతుతో జరిగిన ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో మింటో రోడ్ కాంప్లెక్స్, దీన్ దయాల్ ఉపాధ్యాయ మార్గ్ టూ=టూ క్వార్టర్స్, గాంధీ మార్కెట్, పాత ఢిల్లీ ప్రాంతం మరియు సమీప కాలనీల నుండి పెద్ద సంఖ్యలో నివాసితులు మరియు యోగా సాధకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం కోసం ఆయుష్ మంత్రిత్వ శాఖ నిర్దేశించిన యోగా ప్రోటోకాల్‌ను అనుసరిస్తూ, 100 మందికి పైగా పాల్గొన్నవారు.

కార్యక్రమం అంతటా ప్రజలలో, ముఖ్యంగా పిల్లలు మరియు మహిళలలో గొప్ప ఉత్సాహం కనిపించింది. వివిధ వర్గాల నుండి వచ్చినపాల్గొన్నవారందరూ సమానమైన ఉత్సాహాన్ని మరియు శక్తిని ప్రదర్శించారు. సంపూర్ణ ఆరోగ్యం, ఆనందం, శాంతి మరియు శ్రేయస్సు కోసం ఒక జీవనశైలిగా మారిన యోగాసనాలు మరియు ప్రాణాయామాలను ప్రతిరోజూ అభ్యసించడం వల్లకలిగేప్రయోజనాలను యోగాచార్య పింకీ చంద్ర వివరించారు. తమకు మరియు దేశానికి ఆరోగ్యం మరియు ఆనందాన్ని చేకూర్చడానికి ఆరోగ్యకరమైన శరీరం మరియు ఆత్మ ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం అని ఆమె పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన పౌరులు దేశాన్ని మరింత సుసంపన్నంగా, అభివృద్ధి చెందినదిగా మార్చడంలో గణనీయమైన, అర్థవంతమైన తోడ్పాటును అందించగలరు. ధ్యానం చేసేవారికి ఆనందం, శాంతి, అంతర్గత బలాన్ని చేకూర్చడంతో పాటు వారి చుట్టూ సానుకూల వాతావరణాన్ని సృష్టించే ధ్యానంలోని వివిధ అంశాలను కూడా ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. యోగా, ప్రాణాయామం, ధ్యానం సాధన కోసం ప్రతిరోజూ కనీసం ఒక గంట కేటాయించాలని ఆమె నొక్కి చెప్పారు. అలాగే, పిల్లలను ఇంట్లో, పరిసరాల్లో క్రమం తప్పకుండా యోగా, ధ్యానం సాధన చేసేలా ప్రోత్సహించాలని సూచించారు.

ప్రతిరోజూ యోగాసనాలు, ప్రాణాయామం సాధన చేయాలనే ఉత్సాహాన్ని కనబరిచినందుకు డాక్టర్ ఎస్. ఆదినారాయణ గారు పాల్గొన్నవారిని ప్రోత్సహించి, ప్రశంసించారు

# తెలంగాణ లో శివసేన యూ బి టీ పాత కమిటీలు అన్ని రద్దు



హైద్రాబాద్ జూన్22 :తెలంగాణ లో శివసేనయూ బి టీ పాత కమిటీలు అన్ని రద్దు చేయబడ్డాయి శివసేన తెలంగాణ ఉద్ధవ్ బాలా సాహెబ్ ఠాక్రే తెలంగాణలో పాత కమిటీ అన్ని రద్దు చేయబడ్డాయి

అరవింద్ సావంత్ ఎంపీ తెలంగాణ ఇంచార్జ్ ఆదేశానుసారం తెలంగాణలో పాత కమిటీలను రద్దు చేయబడ్డాయని

శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ తెలిపారు.

కొత్తగా 9 మంది 1.వెంకటేష్ బాతరాజు

2.సుదర్శన్

3. అవినాష్ జైశ్వాల్

4.పూసా శ్రీనివాస్

5. కేశవ్ గుప్తా

6. నర్సింగ్ రావు

7. వికాస్ సింగ్

8 మహేష్ కుమార్

9.సుదర్శన్ పాత నగరం తో అడక్ కమిటీ వేయడం జరిగింది తెలంగాణ శివసేన రాష్ట్ర అధ్యక్షుడు నూతన అధ్యక్షుని ఎన్నిక అయ్యేంతవరకు ఈ కమిటీ పని చేస్తుంది అప్పటివరకు ఈ తెలంగాణలో కమిటీ తెలంగాణలో పని చేస్తుంది

తెలంగాణ ఇన్చార్జి అరవింద్ సావంత్ ఆదేశానుసారం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందాని సుదర్శన్ తెలిపారు.

త్వరలో తెలంగాణ శివసేన అధ్యక్షుడి ఎన్నిక వరకు ఈ కమిటీ పని చేస్తుంది తెలంగాణ శివసేన అధ్యక్ష పదవి కోసం ఎవరైనా పోటీ చేయెచ్చు.

# బాసర సరస్వతి సన్నిధి లో ఘనంగా రుద్ర హోమము మరియు అన్నదానము



బాసర జూన్ 22 : శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలోని జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపంలో గల శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ ము కోటి పార్థివశివలింగ శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లింగమందిర మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా దీపారాధన, కలశస్థాపన ,విఘ్నేశ్వరశ్వర పూజ ,కోటి పార్థివ లింగ , శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకం పుష్పార్చన , బిల్వార్చన , గోపూజ ,గణపతి, నవగ్రహ, రుద్రహోమములు, భూదాన సంకల్ప పూజ, మహా అన్నదానము నిర్వహించారు..ప్రతినెల మూడవ ఆదివారము ఉచితంగా అధ్యాత్మిక ,ధార్మిక ,సాంస్కృతిక కార్యక్రమములు భరత నాట్యం, కూచిపూడి నృత్యము ప్రదర్శనలు నిర్వహించనున్నామని ఆసక్తి గల నాట్య గురువులు 99483 32032 సంప్రదించాలని నిర్వాహకులు ,వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాధశర్మ సంధ్య దంపతులు కోరారు.



# బాలాపూర్ లో 25 జూన్ నుంచి 28 జూన్ వరకు బొడ్రాయి (నాభిశిల) విగ్రహ పునర్ ప్రతిష్టా కార్యక్రమం

## ఎంపీ లు కొండ విశ్వర్ రెడ్డి,డీకే అరుణాలను ఆహ్వానించిన కొలను శంకర్ రెడ్డి

రంగ రెడ్డి (మహేశ్వరం)జూన్ 22; రంగ రెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి పరిధిలోని బాలాపూర్ గ్రామంలో శ్రీ శ్రీ శీతాల బొడ్రాయి (నాభిశిల) విగ్రహ పునర్ ప్రతిష్టా కార్యక్రమం బాలాపూర్ గ్రామంలో 25 జూన్ నుంచి 28 జూన్ వరకునిర్వహించబడుతున్నది ఈ యొక్క కార్యక్రమానికి 27 వ తేదీ ఉదయం 10 గం నుండి మధ్యాహ్నం 2 గం ల సమయం లో హాజరై అమ్మవారి దీవెనలు పొందవలసిందిగా కోరుతూ ఈరోజు లిబిజెపి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, భారత ప్రభుత్వ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారిని మరియు పార్లమెంట్ సభ్యులు మహబూబ్ నగర్, తెలంగాణ ఎఫ్సిఐ చైర్మన్ డీకే అరుణను కలిసి కోలన్ శంకర్ రెడ్డి రాష్ట్ర కన్వీనర్ బిజెపి రాష్ట్ర కో అపరేటివ్ సెల్ వారి టీమ్ఆహ్వానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోపరేటివ్ సెల్ కన్వీనర్ కొలను శంకర్ రెడ్డి గారు బిజెపి సీనియర్ నాయకులు దొడ్డి శ్రీశైలం, బిజెపి రంగారెడ్డి జిల్లా ఎస్సి మోర్చా సెక్రెటరీ గుండె నాగార్జున సీనియర్ నాయకులు సాంబ రవి, మునగాల ప్రభాకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు గంగారం సురేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# 23న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు బంద్ కి ఎబివిపి పిలుపు




హైద్రాబాద్ జూన్ 22 : ఇంటిగ్రేటెడ్ పాఠశాలల పేరుతో 27000 ప్రభుత్వ పాఠశాలలో 23000 ప్రభుత్వ పాఠశాలల ఎత్తివేతకు కుట్రను ఆపాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఆర్థిక దోపిడిని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, గురుకుల పాఠశాలలకు పక్క భవనాలు నిర్మించాలని, చీజూ 2020 ని వెంటనే అమలు చేయాలని ప్రైవేట్ స్కూల్ మేనేజ్ మెంట్ల ఆధ్వర్యంలో నడుస్తున్న బుక్స్,యూనిఫామ్స్ విక్రయాలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ కు ాాదీవూ పిలుపునిచ్చిందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ సికింద్రాబాద్ జిల్లా, బేగంపేట్ నగర శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమవేశం లో వెల్లడించారు.

# ఎమ్మెల్సీ కాలేజీల్లో అన్నీ లోపాలే

గుంటూరు, జూన్ 22, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తనయుడు చైర్మన్‌గా వ్యవహరిస్తున్న కృష్ణ చైతన్య విద్యాసంస్థల పై విద్యాశాఖ ఉన్నతాధికారులు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. ఈ విద్యాసంస్థలకు చెందిన ఆరు జూనియర్ కళాశాలలపై గుంటూరు, నెల్లూరు జిల్లాల నుంచి ప్రత్యేకంగా వచ్చిన విద్యాశాఖ, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులు సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు.

మధ్యాహ్నం ప్రారంభమైన ఈ తనిఖీలు అర్ధరాత్రి దాటే వరకు సాగాయి. అధికారుల సుదీర్ఘ తనిఖీల్లో సదరు విద్యాసంస్థల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను ఏ ఒక్కటి కూడా సక్రమంగా పాటించడం లేదనే గ్భ్రాంతికరమైన విషయాలు వెలుగుచూశాయి. అగ్నిమాపక శకటం వెళ్లేందుకు కనీస స్థలం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ అనుమతులు గడువు ముగిసినా నూతనీకరించకపోవడం, సామర్థ్యానికి మించి ఒకే గదిలో విద్యార్థులను గొర్రెల మందలా ఉంచడం వంటి అనేక లోపాలను అధికారులు గుర్తించారు. అంతేకాకుండా, ల్యాబ్‌లలో కెమికల్స్ భద్రత సరిగా లేకపోవడం, విద్యార్థులకు కనీస తాగునీరు, పరిశుభ్రమైన శానిటేషన్ వసతులు కూడా కల్పించకపోవడాన్ని కూడా గుర్తించారు.

రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ఉండేందుకు విద్యాశాఖ ఉన్నతాధికారులు అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించారు. పొరుగు జిల్లా అయిన గుంటూరుతో పాటు నెల్లూరు జిల్లాకు చెందిన ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను రంగంలోకి దించారు. కాలేజీ రికార్డులు, అటెండెన్స్ రిజిస్టర్లు, బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్స్, హాస్టల్ అనుమతులకు సంబంధించిన ప్రతీ పత్రాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. అర్ధరాత్రి దాటే వరకు అటెండెన్స్ సాఫ్ట్‌వేర్ డేటాను, అడ్మిషన్ల రికార్డులను క్రాస్ వెరిఫై చేసిన అధికారులు.. అనుమతులు లేని అదనపు సెక్షన్లను నడుపుతున్నట్లు ప్రాథమికంగా గుర్తించి ఆయా ఫైళ్లను సీజ్ చేశారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు చైర్మన్‌గా ఉన్న విద్యాసంస్థలు కావడంతో, ఐదేళ్ల హయాంలో ఇక్కడి లోపాలపై స్థానిక అధికారులు కన్నెత్తి కూడా చూడలేదనే ఆరోపణలు ఉన్నాయి. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యావ్యవస్థ ప్రక్షాళనలో భాగంగా రూల్స్ ఉల్లంఘించే కార్పొరేట్ కాలేజీలపై ఉక్కుపాదం మోపుతోంది. ఈ తనిఖీలపై గుంటూరు, నెల్లూరు అధికారులు తుది నివేదికను ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్‌కు సమర్పించనున్నారు. నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కిన కృష్ణ చైతన్య విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయడంతో పాటు భారీగా జరిమానా విధించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఉన్నతాధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# కదిరిలో సవాళ్లు.. ప్రతి సవాళ్లు

అనంతపురం, జూన్ 22, సత్యసాయి జిల్లాలో టీడీపీ వర్సెస్ వైసీపీ రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా కదిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. స్థానిక టీడీపీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి మధ్య నడుస్తున్న వ్యక్తిగత ఆరోపణలు, సవాళ్లు కదిరి రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. ఇరు పార్టీల నేతలు అవినీతి, కబ్జాలు, కుటుంబ సభ్యులపై ఆరోపణలతో బహిరంగ చర్చలకు సై అంటూ సవాళ్లు విసురుకుంటున్నారు.

కదిరి టీడీపీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థాయి వేరు.. ఆయన తండ్రి వైఎస్సార్ కూడా ముఖ్యమంత్రిగా పనిచేశారు. అలాంటి నాయకుడి భార్యను అకారణంగా రాజకీయాల్లోకి లాగి అవమానిస్తావా అంటూ ప్రవీణ్ రెడ్డి ఎమ్మెల్యేను నిలదీశారు. నీతి, నిజాయితీల గురించి మాట్లాడే ముందు ఎమ్మెల్యే తన గతం, చరిత్ర గురించి ఆలోచించుకోవాలని, మహిళల గురించి మాట్లాడే ముందు కొంత సంస్కారం నేర్చుకోవాలని హితవు పలికారుఎమ్మెల్యే ప్రసాద్ అవినీతి గురించి మాట్లాడితే కదిరి ప్రజలు నవ్వుకుంటున్నారని ప్రవీణ్ రెడ్డి ఎద్దేవా చేశారు. కదిరి నియోజకవర్గంలో బ్రాందీ షాపులు, పల్లెల్లో బెల్ట్ షాపులు పెట్టించి.. మద్యం బాటిల్‌పై రూ. 20 నుండి రూ. 40 వరకు అధికంగా అమ్మించి కమిషన్లు దండుకుంటోంది ఎమ్మెల్యే కాదా? అని ప్రశ్నించారు. ఆ అక్రమంగా వసూలు చేసిన డబ్బులు మీ ఇంట్లో వాళ్లు ఇస్తున్నారా అని మేము అడిగితే అది తప్పు అవుతుందా? అని ఘాటుగా నిలదీశారు. అంతేకాకుండా, కదిరిలో ఎమ్మెల్యే తన ఇంటి ముందున్న దేవుడి మాన్యం స్థలాన్ని 15 ఏళ్లుగా కబ్జా చేసి సొంత పార్కింగ్‌గా వాడుకోవడం నిజం కాదా అంటూ దేవాదాయ శాఖ భూముల కబ్జాపై సంచలన ఆరోపణలు చేశారు. గడిచిన రెండున్నరేళ్ల కాలంలో కదిరి నియోజకవర్గానికి ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యమని ప్రవీణ్ రెడ్డి విమర్శించారు. ముఖ్యంగా కదిరిలో మైనార్టీ ముస్లింలపై ఎమ్మెల్యే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పేద ముస్లింలు పెళ్లిళ్లు చేసుకునే ప్రభుత్వ షాదీ మహల్‌కు రెండున్నరేళ్లుగా ఎందుకు తాళాలు వేశారు? వారు చేసిన పాపం ఏంటి? అని ప్రశ్నించారు. ఇది చాలదన్నట్లు, కదిరి కాలేజీ సర్కిల్‌లో కోట్ల రూపాయల విలువైన వక్ఫ్ బోర్డు స్థలంలో ముస్లింల సమాధులను సైతం తొలగించి, ఆ స్థలాన్ని కబ్జా చేసి ప్లాట్లుగా వేసి అమ్ముకోవాలని ఎమ్మెల్యే ప్రయత్నించడం వాస్తవం కాదా అంటూ నిలదీశారు. కదిరిలో తాను అడిగిన సూటి ప్రశ్నలకు ఎమ్మెల్యే ప్రసాద్ నేరుగా సమాధానం చెప్పాలని, తన అనుచరులను ప్రయోగించి పారిపోవద్దని ప్రవీణ్ రెడ్డి సవాల్ విసిరారు. వారిని బలి చేయవద్దు. రేపు ప్రభుత్వం మారితే నీకంటే ముందు వాళ్లే కేసుల్లో ఇరుక్కుంటారు, అప్పుడు వారి పరిస్థితి ఏమిటో ఆలోచించు అని హెచ్చరించారు. మనం ఇద్దరం నేరుగా కూర్చుని కదిరి అభివృద్ధిపై, కబ్జాలపై మాట్లాడుకుందాం. ఏ చర్చకైనా నేను సిద్ధం అంటూ బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. ప్రస్తుతం కదిరిలో వైసీపీ వర్సెస్ టీడీపీ మధ్య జరుగుతున్న ఈ మాటల యుద్ధం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. భూకబ్జాలు, మద్యం మాఫియా, వక్ఫ్ ఆస్తుల ఆక్రమణల వంటి కీలకమైన ఆరోపణలు తెరపైకి రావడంతో స్థానిక రాజకీయాలు వేడెక్కాయి. ప్రవీణ్ రెడ్డి విసిరిన ఈ సవాళ్లపై ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ , టీడీపీ శ్రేణులు ఏ విధంగా స్పందిస్తాయో, ఈ బహిరంగ చర్చ సవాల్ ఎక్కడి వరకు దారితీస్తుందో అని కదిరి ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# ముద్రగడకు భరోసా ఎవరు...



కాకినాడ, జూన్ 22, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒకప్పుడు చక్రం తిప్పిన సీనియర్ కాపు నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభరెడ్డి ప్రస్తుతం తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రి పాలయ్యారు. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న ముద్రగడ అస్వస్థతకు గురికావడంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రి యశోదకు తరలించారు. అయితే, అక్కడ వైద్య ఖర్చులు ఊహించని స్థాయిలో ఉండటంతో.. ఆ బిల్లులు భరించలేక రాత్రికి రాత్రే ఆయనను సమీపంలోని ఒక చిన్న ప్రైవేట్ ఆస్పత్రికి మార్చడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ముద్రగడను కేవలం రాజకీయ అవసరాల కోసమే వాడుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ , ఇప్పుడు ఆయన వైద్యానికి కనీస భరోసా ఇవ్వకపోవడంపై ముద్రగడ అనుచరులలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. గత సార్వత్రిక ఎన్నికల నుంచి వైసీపీకి కాపు అస్త్రంగా ముద్రగడ ఉపయోగపడ్డారు. ఆయనకు ఇష్టం లేకపోయినా, వయసు సహకరించకపోయినా.. ఆయన కుమారుడికి రాజకీయ ప్రాధాన్యత ఇస్తామంటూ, భవిష్యత్తు బాగుంటుందంటూ వైసీపీ అగ్రనాయకత్వం ముద్రగడను ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేసిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. చంద్రబాబు నాయుడిని, ముఖ్యంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేస్తూ ముద్రగడతో ఘాటైన లేఖలు రాయించడం, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టించడం, ఆఖరికి అనారోగ్యంతో ఉన్నా బలవంతంగా వీడియో బైట్స్ విడుదల చేయించడం వెనుక వైసీపీ వ్యూహకర్తలే ఉన్నారన్నది బహిరంగ రహస్యం. తాజాగా సాయికృష్ణ ఉదంతంలో ఆయనతో ఓ లేఖ రాయించేందుకు ప్రయత్నించారు. కానీ ఈలోపే ఆయన ఆసుపత్రి పాలవ్వడంతో కథ అడ్డం తిరిగింది. హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముద్రగడ వైద్య ఖర్చుల విషయంలో సాయం కోరేందుకు ఆయన కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు తాడేపల్లి ప్యాలెస్‌ను, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిని సంప్రదించేందుకు గట్టిగానే ప్రయత్నించినట్లు సమాచారం. అయితే, ఈ సంప్రదింపుల ప్రయత్నాలు పూర్తిగా విఫలమయ్యాయని టాక్. అసలు ఎవరూ పట్టించుకోలేదు. కార్పొరేట్ ఆసుపత్రి భారీ ఖర్చులకు సంబంధించిన ఆర్థిక భరోసా లేదా సాయంపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని తెలుస్తోంది. ముద్రగడ పద్మనాభం లాంటి ఒక సీనియర్ లీడర్‌ను ఆపద సమయంలో వైసీపీ ఒంటరిని చేసిందనే వార్త గోదావరి జిల్లాల్లోని కాపు శ్రేణులను తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తోంది. అవసరమైనప్పుడు పవన్ కల్యాణ్‌పైకి ఉసిగొల్పి.. పంతానికి పోయి పేరు మార్చుకునే దాకా ముద్రగడను వాడుకుని, ఇప్పుడు వైద్యం చేయించుకునే పరిస్థితి వస్తే చేతులెత్తేస్తారా అంటూ క్షేత్రస్థాయి అనుచరులు మండిపడుతున్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను తిట్టడానికే ముద్రగడ పనికొచ్చారా.. ఆయన ప్రాణాల కంటే పార్టీ ప్రయోజనాలే ఎక్కువయ్యాయా? అనే ప్రశ్నలు ఇప్పుడు వెల్లువెత్తుతున్నాయి. ఓ వైపు ముద్రగడ ఆరోగ్యపరిస్థితి బాగోలేక ఆస్పత్రిలో ఉంటే కాపు నాయకుల పేరుతో తోట త్రిమూర్తులు వంటి వారు హడావుడి ప్రారంభించారు. రాజకీయాల్లో యూజ్ అండ్ త్రో జగన్‌కు కొత్తేమీ కాకపోయినా.. ముద్రగడ లాంటి సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల నేత విషయంలో ప్రదర్శిస్తున్న వైఖరి ఆ పార్టీ నైతికతను ప్రశ్నార్థకం చేస్తోంది. ప్రత్యర్థులపై బురద చల్లడానికి ఒక సీనియర్ నేత ఇమేజ్‌ను ఎమోషనల్‌గా వాడుకుని, ఆయన ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రి బెడ్‌పై ఉంటే ఆర్థికంగా ఆదుకోకపోవడం ముద్రగడ అనుచరులకే కాకుండా తటస్థులకు కూడా మింగుడుపడటం లేదు

# సాయికృష్ణ కేసు..

## మార్కాపురం టు విజయవాడ మధ్యలో ఏం జరిగింది?

ఒంగోలు, జూన్ 22, విజయవాడ నగరంలో సాయికృష్ణ అదృశ్యం కేసు ఇప్పుడు పెను సంచలనంగా మారింది. అసలు సాయికృష్ణ ఏమయ్యాడు, పోలీసులు కస్టడీలో ఉండగానే ప్రాణాలు కోల్పోయాడా? లేదా ఎవరైనా మాయం చేశారా? ఈ ప్రశ్నల చుట్టూ తిరుగుతున్న మిస్టరీని ఛేదించేందుకు ఏసీపీ దైవప్రసాద్ నేతృత్వంలోని స్పెషల్ టీమ్ రంగంలోకి దిగింది. శుక్రవారం ఉదయమే కృష్ణ లంకలోని సాయికృష్ణ నివాసానికి చేరుకున్న అధికారులు, కుటుంబసభ్యుల నుంచి సేకరించిన వివరాలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమవుతున్నాయి. ఒకవైపు కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు, మరోవైపు పోలీసుల ఇన్వెస్టిగేషన్ మధ్య ఈ కేసులో అనేక మలుపులు తిరుగుతోంది. సాయికృష్ణను మార్కాపురం నుంచి తీసుకొచ్చినప్పటి నుంచి స్టేషన్‌లో జరిగిన పరిణామాల వరకు ప్రతి అంశాన్ని దర్యాప్తు బృందం భూతద్దంతో వెతుకుతోంది. ముఖ్యంగా పోలీసులపైనే ఆరోపణలు వస్తుండటంతో సాక్ష్యాల సేకరణలో అధికారులు అత్యంత గోప్యత పాటిస్తున్నారు. ఏసీబీ దైవప్రసాద్ బృందం నేరుగా సాయికృష్ణ ఇంటికి వెళ్లింది. అక్కడ సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి మేనమామ నాగేశ్వరరావు, పిన్ని కనకదుర్గలను సుదీర్ఘంగా విచారించి వారి స్టేట్మెంట్‌లు రికార్డ్ చేశారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలు విచరణాధికారులను సైతం విస్మయానికి గురి చేశాయి. సాయికృష్ణను మార్కాపురం నుంచి తీసుకొచ్చి కృష్ణలంక స్టేషన్ లాకప్‌లో ఉంచారని, అక్కడ సీఐ నాగరాజు అతడిని అమానుషంగా చిత్ర వధ చేసి చంపేశారని వారు ఆరోపించారు. కుటుంబ సభ్యుల స్టేట్మెంట్‌ల అనంతరం దర్యాప్తు టీం కృష్ణ లంక స్టేషన్‌కు చేరుకుంది. అక్కడ కేవలం మాటలతో కాకుండా డిజిటల్ ఎవిడెన్స్ ఆధారంగా నిజానిజాలు తేల్చాలని నిర్ణయించింది. స్టేషన్ లోపల, బయట ఉన్న సీసీటీవీ కెమెరాల దృశ్యాలు అత్యంత కీలకం కావడంతో అప్పటికప్పుడు ఫోరెన్సిక్ అండ్ సైబర్ అనాలసిస్ టీమ్ పిలపించారు. వీటిన్నింటినీ అధికారులు సీజ్ చేసి, విశ్లేషణ కోసం నేరుగా ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. ఆ రాత్రి స్టేషన్‌లో ఏం జరిగిందో తెలుసుకోవడానికి ఈ డిజిటల్ ఆధారాలే ఇప్పుడు కీలకంకానున్నాయి. సాయికృష్ణను మార్కాపురం నుంచి విజయవాడకు ఎప్పుడు తీసుకొచ్చారు? ఈ ఆపరేషన్‌లో ఎవరెవరు పాల్గొన్నవారు? అనే కోణంలో విచారణ సాగుతోంది. టాస్క్‌ఫోర్స్ ఏడీసీపీ లతాకుమారితోపాటు మరో ఎనిమిది మంది సిబ్బందిని శుక్రవారం దర్యాప్తు టీం విచారించింది. పెండింగ్‌లో ఉన్న ఔఃచి అమలు చేసేందుకే సాయికృష్ణ కోసం నలుగురు సిబ్బందిని మార్కాపురం పంపినట్టు ఏడీసీపీ వివరించినట్టు సమాచారం. అయితే అతడి తీసుకొచ్చిన తర్వాత ఎవరికి అప్పగించారు.?లాకప్‌లో ఉంచిన సమయం ఎంత? అనే ప్రశ్నలకు సమాధానాలు రాబట్టేందుకు వారి స్టేట్మెంట్‌లు రికార్డు చేశారు. కేసు తీవ్రతను దృష్ట్యా, ఈ అదృశ్యం వ్యవహారంపై విచారణాధికారిగా తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్‌ను నియమించారు. ఆయన శుక్రవారం విజయవాడకు చేరుకుని, తొలుత డీజీపీని కలిసి కేసు పురోగతిని వివరించారు. అనంతరం విజయవాడ సీపీ రాజశేఖరబాబును కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నేరుగా కృష్ణలంక స్టేషన్‌కు వెళ్లిన ఎస్పీ, అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని వ్యక్తిగతంగా ప్రశ్నిస్తూ, ఎక్కడైనా గ్యాప్స్ ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు వేగవంతం చేశారు. ప్రస్తుతానికి దర్యాప్తు బృందం ఎనిమిది మంది కీలక సిబ్బందిని విచారిస్తోంది. ఇందులో టాస్క్‌ఫోర్స్, కృష్ణలంక స్థానిక పోలీసు సిబ్బంది ఉన్నారు.

చట్టం ఏం చెప్తోంది? శవం లేకపోతే కేసు నిలవదా?

సినీ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన దృశ్యం' సినిమా కథ అందరికీ గుర్తే. అక్కడ ఒక హత్య జరుగుతుంది, నిందితులు ఎవరో పోలీసులకు స్పష్టంగా తెలుసు. కానీ, బాడీ దొరక్కపోవడంతో హీరో చాకచక్యంగా చట్టం పరిధి నుంచి తప్పించుకుంటాడు. సినిమా చూస్తున్నంత సేపు ప్రేక్షకులు కూడా శవం దొరకకూడదని, హీరో సేఫ్ కావాలని టెన్షన్‌తో కోరుకుంటారు. సరిగ్గా ఇదే తరహా సస్పెన్స్, ఉత్కంఠ ఇప్పుడు విజయవాడ కృష్ణలంకకు చెందిన రౌడీషీటర్ గాదె సాయికృష్ణ అదృశ్యం కేసులోనూ కనిపిస్తోంది. సాయికృష్ణ కనిపించకుండా పోయి నెల రోజులు దాటుతున్నా, అతని ఆచూకీ ఏమైందనే దానిపై అటు పోలీసుల దగ్గర, ఇటు కోర్టుల దగ్గర స్పష్టమైన సమాధానం లేదు. చట్టం ముందు ప్రస్తుతం అతను 'మిస్సింగ్' మాత్రమే. "పోలీసులు అతడిని కస్టడీలోనే చంపేశారు.. బూడిద కూడా లేకుండా కాల్చించేశారు" అంటూ వస్తున్న వార్తలన్నీ ప్రస్తుతం కేవలం రాజకీయ ఆరోపణలు, గాసిప్స్‌గానే ప్రచారంలో ఉన్నాయి. ఒకవేళ లాకప్‌లో ఏదైనా అనూహ్య సంఘటన జరిగి ప్రాణాలు పోయి ఉంటే.. సాధారణంగా పోలీసులు ఆసుపత్రికి తరలించడమో, గుండెపోటు అని కవర్ చేయడమో చేస్తుంటారు. కానీ, ఇక్కడ అసలు ఆనవాళ్లే లేకుండా మాయం చేశారనే ప్రచారం దృశ్యం సినిమాలోని పోలీస్ స్టేషన్ కింద శవాన్ని దాచిపెట్టిన ట్విస్ట్‌ను గుర్తుకు తెస్తోంది. ఈ వ్యవహారంలో పటమట, కృష్ణలంక పోలీస్ సర్కిళ్లలో ఏం జరిగిందో ఎవరికీ తెలియదు, పోలీసులు నోరు విప్పడం లేదు. దీంతో ఈ ఉదంతం ఎప్పటికీ ఛేదించలేని ఒక మిస్టరీగా మిగిలిపోనుందా అనే అనుమానాలు బలపడుతున్నాయి. ఈ కేసులో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. తాము సాయికృష్ణను అసలు అదుపులోకే తీసుకోలేదని పోలీసులు కోర్టుకు గట్టిగా చెప్పలేకపోతున్నారు. సాయికృష్ణతో పాటు మార్కాపురంలో పట్టుబడిన మిగిలిన వారిని పోలీసులు విచారించి అప్పట్లోనే వదిలేశారు. వారితో పాటే సాయికృష్ణను కూడా మేము వదిలేశాం, ఆ తర్వాత అతను ఎక్కడికి వెళ్ళాడో మాకు తెలియదు అని చెప్పుకునే లూప్‌హోల్ పోలీసులకు ఉంది. కానీ, తమకు అసలు సంబంధమే లేదని పూర్తిగా తిరస్కరించకుండా, విచారణకు సమయం కోరడమే ఇక్కడ కథను మలుపు తిప్పుతోంది. సాయికృష్ణ ఆనవాళ్లు దొరక్కపోతే, తాము స్టేషన్ నుంచి పంపించేసిన తర్వాతే అతను అదృశ్యమయ్యాడనే వాదనను పోలీసులు తెరపైకి తెచ్చే అవకాశం లేకపోలేదు. దృశ్యం సినిమాలో లాగా శవం దొరక్కపోతే పోలీసులు చట్టపరంగా సేఫ్ అయినట్లేనా అంటే.. న్యాయశాస్త్రం ప్రకారం అలా అనుకుంటే పొరపాటే. కార్పస్ డెలెక్టి సూత్రం ప్రకారం సాధారణంగా నేరాన్ని నిరూపించడానికి భౌతిక ఆధారాలు అవసరమే అయినప్పటికీ.. సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో స్పష్టం చేసినట్లు పరిస్థితుల ప్రభావం బలంగా ఉండి, నిందితుడు చివరిసారిగా ఎవరి ఆధీనంలో ఉన్నాడో రుజువైతే శవం లేకపోయినా శిక్ష ఖరారు చేయవచ్చు." సాయికృష్ణను పోలీసులు తీసుకెళ్లినట్లు సాక్ష్యాలు ఉన్నాయి కాబట్టి, ఆ తర్వాత అతను ఏమయ్యాడో నిరూపించాల్సిన పూర్తి బాధ్యత సెక్షన్ 106 ప్రకారం పోలీసుల పైనే ఉంటుంది. హైకోర్టు విధించిన గడువు లోగా ఆనవాళ్లు దొరక్కపోతే.. ఈ దృశ్యం' తరహా కథ క్లైమాక్స్ పోలీసులకు చుట్టుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

# అనంతపురం టూ అమరావతి...

అనంతపురం జూన్ 22, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి వేగంగా చేరుకునేలా ఆయా జిల్లాల్లో ప్రభుత్వం పలు ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో హైవేలు, రోడ్డు విస్తరణ పనులు ప్రారంభంకానున్నాయి. అనంతపురం జిల్లా నుంచి అమరావతికి వేగంగా చేరుకునేలా ప్లాన్ చేశారు. ఈ రోడ్లకు సంబంధించిన పనులు పూర్తిచేస్తే ప్రయాణ సమయం తగ్గుతుందంటున్నారు. రాజధాని అమరావతికి అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ ఉండేలా ప్లాన్ చేసింది. కేంద్రం సహకారంతో కొత్తగా రోడ్లకు సంబంధించి ప్రాజెక్టుల్ని తీసుకొచ్చే పనిలో ఉంది. అనంతపురం జిల్లా నుంచి అమరావతికి వెళ్లడానికి హైవేలు, రోడ్లకు సంబంధించిన ప్రాజెక్టులు పట్టాలెక్కాయి. విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లేందుకు నేషనల్ హైవే-544జీ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మొత్తం 624 కి.మీ.ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ విజయవాడ నుంచి బెంగళూరుతో కనెక్ట్ చేస్తోంది. విజయవా నుంచి నేషనల్ హైవే 16 మీదుగా వచ్చి ప్రకాశం జిల్లా ముప్పవరం, అద్దంకి మీదుగా హైవే వెళుతుంది. ఈ హైవే పూర్తి చేస్తే 110 కి.మీ.లు దూరం తగ్గి, ప్రయాణ సమయం తగ్గుతుందంటున్నారు. ఈ హైవే ప్రకాశం, నెల్లూరు, కడప, శ్రీ సత్యసాయి జిల్లా మీదుగా వెళుతుంది. అలాగే అనంతపురం జిల్లా నుంచి అమరావతి వెళ్లేందుకు రోడ్ల అనుసంధానంపై ఫోకస్ పెట్టారు. మలకవేముల క్రాస్ దగ్గర జంక్షన్ ఏర్పాటు చేసి బీకేవీ (బెంగళూరు, కదిరి, విజయవాడ) ప్రాజెక్టు ద్వారా అనంతపురం జిల్లా జిల్లా నుంచి అమరావతికి కేవలం 5 గంటల్లో చేరేలా రోడ్డు విస్తరణ పనులు ప్రారంభంకానున్నాయి. ముదిగుబ్బ నుంచి కదిరి వరకు 4 లైన్ హైవేను రూ. 707 కోట్లతో నిర్మించనున్నారు. అనంతపురం, బెంగళూరులను అనుసంధానం చేసే రోడ్లను మలకవేముల క్రాస్ దగ్గర కలుస్తాయి. అక్కడి నుంచి నేరుగా విజయవాడకు వెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు. అనంతపురం నుంచి కళ్యాణదుర్గానికి నాలుగు లైన్ల రోడ్డు కూడా ప్రతిపాదించారు. అనంతపురం నుంచి ఉరవకొండకు రోడ్డు ప్రతిపాదన కన్సల్టేషన్ స్థాయిలో ఉంది. గుత్తి - కర్ణాటకలోని బీదర్ హైవే విస్తరణ కూడా చేపట్టారు. అలాగే రూ.230 కోట్లతో గుంతకల్లు - బళ్లారి రోడ్డు విస్తరణకు కొత్తగా టెండర్ పిలిచారు. రాయదుర్గంలో రూ.54 కోట్లతో రైల్వే బ్రిడ్జి, రోడ్డు విస్తరణ పనులు మొదలుకానున్నాయి. రూ.25 కోట్లతో ముదిగుబ్బ నుంచి పుట్టపర్తి రోడ్డు విస్తరణకు టెండర్‌లు ఆహ్వానించారు. కదిరిలో రోడ్లు, డ్రైన్లకు సంబంధించి ఇక రూ.30 కోట్లతో పనులు ప్రారంభించనున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో నేషనల్ హైవే అభివృద్ధి పనులపై ఫోకస్ పెట్టారు. రోడ్ల విస్తరణతో పాటుగా అన్ని పనుల్ని పూర్తి చేస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయంటున్నారు. మలకవేముల జంక్షన్ కీలకంగా మారుతుందంటున్నారు. ప్రయాణ సమయం తగ్గి అమరావతికి ఐదు గంటల్లో వెళ్లొచ్చంటున్నారు. ప్రస్తుతం బెంగళూరు టు విజయవాడ మధ్య నేషనల్ హైవే-544జీ పనులు కూడా చకచకా సాగుతుండటంతో బెంగళూరు, అనంంతపురం నుంచి అమరావతికి , విజయవాడకు త్వరగా వెళ్లొచ్చు.. ప్రయాణ సమయం తగ్గుతుందని భావిస్తున్నారు.

# ఏపీలో సర్..డర్

తిరుపతి, జూన్ 22, అధికార పార్టీ అయినా.. అపోజిషన్ లీడర్లు అయినా ఇప్పుడు అందరికీ ఒకటే ఫోబియా. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారాయి.. బెంగాల్‌లో దీదీకి చుక్కలు కనిపిస్తున్నాయి. అటు టీఎంసీ, ఇటు డీఎంకే ఓడటమే కాదు.. రెండు పార్టీల అధినేతలు సీఎంగా ఉండి సొంత సీటులో ఓటమి చవిచూశారు. ఇదంతా సరే. ఆ స్టేట్స్‌లో వాళ్లిద్దరు ఓడితే.. ఏపీలో పార్టీలకు, లీడర్లకు టెన్షన్ ఎందుకనే కదా డౌట్. అక్కడికే వస్తున్నా.. కేంద్రం చేపట్టిన సర్ ప్రక్రియే.. బెంగాల్‌లో గెలుపోటముల్ని డిసైడ్ చేసిందన్న ప్రచారంతో ఢిల్లీ టు అమరావతి.. ఆ సర్ చుట్టూనే రాజకీయాలు చక్కర్లు కొడుతున్నాయి. ముఖ్యంగా ఏపీలో అపోజిషన్‌లో వైసీపీ అయితే ఫుల్ అటెన్షన్ మోడ్‌లోకి వచ్చేసింది. అందరికంటే ముందే సర్ పై తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌లో కీలక సమావేశం నిర్వహించిన జగన్.. లీడర్లకు దిశానిర్దేశం చేశారు. అలర్ట్‌గా ఉండాలని.. ఎక్కడా తమ పార్టీకి చెందిన ఓటర్ల ఓట్లు పోకుండా క్రాస్ వెరిఫికేషన్ చేసుకోవాలని సూచించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-సర్. మరణించిన, చిరునామా మారిన, అలాగే డూప్లికేట్ ఓట్లను తొలగించడం, కొత్త ఓటర్లను నమోదు చేయడం సర్ ముఖ్య ఉద్దేశం. 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేసుకుంటూ, తాజా ఓటర్ల వివరాలు సేకరిస్తూ వస్తున్నారు. బూత్ లెవల్ అధికారులు డోర్ టు డోర్ సర్వే చేస్తున్నారు. ఏపీలో ఈ నెల 15న మొదలైన ఈ ప్రక్రియ వచ్చే నెల 15 వరకు.. నెలరోజుల పాటు కొనసాగుతుంది. బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటికి వచ్చినప్పుడు ఓటర్లు లేకపోతే అంతే సంగతులు. ఈ మాటే అటు పార్టీలకు.. ఇటు లీడర్లకు కంటిమీదు కునుకు లేకుండా చేస్తోంది. డిసెంబర్‌లో కొన్ని రాష్ట్రాల్లో జరిగిన ఎస్ఐఆర్ ప్రక్రియ ఈ ఏడాది జరిగిన రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలను తీవ్రంగా ప్రభావితం చేసిందన్న వాదన బలంగా ఉంది. సర్ ప్రక్రియనే కొందరు ముఖ్యనేతల తలరాతలను మార్చేసిందన్న టాక్ వినిపిస్తోంది. సర్ ప్రక్రియ కింద ఒక్క తమిళనాడు రాష్ట్రంలోనే 97లక్షల ఓట్లు తొలగించినట్లు అంచనా. ఈ ఓట్లు తొలగింపు దాదాపు 40 అసెంబ్లీ నియోజకవర్గాల ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపిందని అంటున్నారు. డీఎంకే అధినేత స్టాలిన్ పోటీ చేసిన కొలత్తూరు నియోజకవర్గంలో ఏకంగా లక్షకు పైగా ఓట్లను ఎస్ఐఆర్ ప్రక్రియలో తొలగించారు. ఆయన కొలత్తూరులో 8వేల 795 ఓట్ల తేడాతో ఓడిపోయారు. పెద్దఎత్తున జరిగిన ఓట్లు తొలగింపే కొలత్తూరులో స్టాలిన్‌ను ఓటమి పాలు చేసిందని బలంగా నమ్ముతున్నారు డీఎంకే నేతలు.ఇక పశ్చిమ బెంగాల్‌లో 91 లక్షలకు పైగా ఓట్లు డిలీటయ్యాయి. ఆ స్టేట్‌లోని మొత్తం ఓట్లలో ఇది దాదాపు 12 శాతం. ఒక్క ఓటుతోనే నేతల జాతకాలు, తలరాతలు మారుతున్న పరిస్థితి. అలాంటిది 12 శాతం ఓట్లు లేకుండా పోతే..రిజల్ట్ షాకింగ్‌గా ఎందుకుండవన్న చర్చ జరుగుతోంది. బెంగాల్‌లో 294 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 30 స్థానాల్లో గెలుపు మార్జిన్ కంటే, అక్కడ తొలగించిన ఓట్లే ఎక్కువ. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ పోటీ చేసిన భవానీపూర్‌లో 50 వేల ఓట్లు డిలీట్ అయ్యాయట. ఆమె 15 వేల ఓట్లతో ఓడిపోయారు. ఆ రెండు రాష్ట్రాల్లో జరిగిన ఓట్ల తొలగింపు..ఫలితాలు తారుమారైన సీన్‌ను గుర్తు చేసుకుంటే చాలు..ఏపీల పార్టీలకు వణుకు పుడుతోందటబెంగాల్, తమిళనాడు ఎన్నికలకు ముందు ఎ.ఐ.ఖీపై ఏ పార్టీ పెద్ద సీరియస్‌గా కాన్సన్‌ట్రేట్ చేయలేదు. వన్స్ అక్కడ సీన్ మారిపోవడంతో ఏకంగా వరుసపెట్టి సమావేశాలు నిర్వహిస్తూ క్యాడర్‌ను అలర్ట్ చేస్తున్నాయి పార్టీలు. సిట్టింగ్ ఎమ్మెల్యేలే కాకుండా ప్రతిపక్ష నేతలు తమ అనుచరులను.. సర్ ప్రక్రియ చేపడుతున్న సిబ్బంది వెంట తిప్పుతున్నారు. బూత్ లెవల్ ఏజెంట్లను యాక్టివ్ చేస్తున్నారు. ఏ ఓటు తీసేస్తున్నారు.? ఏ ఓటు కలుపుతున్నారన్న దానిపై నాయకులు ఏ రోజుకు ఆ రోజు డేటా తెప్పించుకుని పరిశీలిస్తున్నారట. ముఖ్యంగా గత ఎన్నికల్లో తక్కువ మార్జిన్‌తో అంటే ఐదు నుంచి పదివేలలోపు ఓట్ల తేడాతో విజయం సాధించిన నేతల గుండెల్లో ఎస్ఐఆర్ గుబులు రేపుతోందట. ఈ ప్రక్రియ వచ్చే ఎన్నికల ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందన్న కంగారు నాయకుల్లో మొదలైంది.అర్బన్ ఏరియాల్లో కంటే రూరల్ ఏరియాలోని దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. చాలామంది గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ఓటర్లు ఉపాధి కోసం లేక వివిధ పనుల నిమిత్తం దగ్గరలో ఉన్న నగరాలకు వెళ్తుంటారు. సర్ ప్రక్రియ కోసం సిబ్బంది ఇంటికి వెళ్లినప్పుడు..డోర్ లాక్ చేసి ఉంటే ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం ఉందని అంటున్నారు. తాము ఊర్లోనే నివసిస్తున్నామని రుజువు చూపిస్తే తప్ప ఓటు నిలబడే అవకాశం లేదట.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలువురు అధికార పార్టీ నేతలు అయితే ఎన్నికల సిబ్బంది వెంట తమ షాడో టీమ్‌లను పంపిస్తున్నారు. తమకు అనుకూలమైన ఓటర్లను తొలగించడానికి సిద్ధపడితే వెంటనే అడ్డు చెబుతున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొంటున్న సిబ్బందికి కూడా ఇది కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతోంది. తమ ఓట్లను కాపాడుకునేందుకు ఇటు అధికార పార్టీ, అటు ప్రతిపక్ష పార్టీలు ఈ నెల రోజులు నానా తంటాలు పడాల్సిన పరిస్థితి చాలా స్పష్టంగా కనిపిస్తోంది.ఏపీలో సర్ ప్రక్రియ ముగిసేలోపు ఎన్ని ఓట్లు గల్లంతవుతాయోనన్న భయం నాయకులను వెంటాడుతోంది. గత ఎన్నికల్లో తక్కువ మార్జిన్‌తో ఓడిపోయిన వారిలోనే కాకుండా, తక్కువ మార్జిన్‌తో గెలిచిన వారిపై కూడా ఎస్ఐఆర్ ప్రభావం ఎంతవరకు ఉంటుందో చూడాలి మరి.

# టీడీపీలో డిజిటల్ సర్వే ప్రకంపనలు

విజయవాడ, జూన్ 22, ఏపీలో కూటమి పాలనకు రెండేళ్లు అవుతోంది. మూడో సంవత్సరంలో అడుగు పెట్టింది. ఈ క్రమంలో ఎమ్మెల్యేల పనితీరుపై అనేక రకాల విమర్శలు వచ్చాయి. మంత్రుల వ్యవహార శైలిపై కూడా అనేక రకాల ఆరోపణలు ఉన్నాయి. కానీ రెండేళ్ల పాలనలో భారీ వివాదాలు రాకుండా పూర్తి చేయగలిగారు పాలనను. ప్రభుత్వ పెద్దలపరంగా బాగానే కష్టపడుతున్నారు. దానికి తగ్గట్టుగానే మంచి ఫలితాలు వస్తున్నాయి. అయినా సరే ఈ రెండేళ్లలో లోపాలతో పాటు మైనస్లను సరి చేసుకుని ముందుకెళ్తేనే కూటమికి మరో ఛాన్స్ ఉంటుంది. అందుకే ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేలతో పాటు మంత్రుల పనితీరుపై ఫీడ్ బ్యాక్ తెలుసుకుంటున్నారు సీఎం చంద్రబాబు. ఇంకోవైపు ప్రముఖ మీడియా సంస్థలు సైతం అంచనా వేస్తున్నాయి.

× ఓ డిజిటల్ మీడియా సర్వే..

తాజాగా మంత్రుల పనితీరుపై ఓ ప్రముఖ డిజిటల్ మీడియా ఒక సర్వే చేసినట్లు తెలుస్తోంది. కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో గెలిచేవారు, పర్వాలేదనిపించుకున్న వారితో పాటు ఓడిపోతారు అనే విషయాన్ని ఆ సర్వే తెలుసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడున్న సీఎం చంద్రబాబుతో పాటు 24 మంది మంత్రుల్లో తొమ్మిది మంది కచ్చితంగా గెలుస్తారని సదరు సర్వే తేల్చి చెప్పింది

× సీఎం చంద్రబాబు కుప్పం నుంచి మరోసారి గెలుస్తారు అని ఈ సర్వే తేల్చింది. 1983 నుంచి కుప్పం నియోజకవర్గం నుంచి గెలుస్తూ వచ్చారు చంద్రబాబు. 2019లో వైసీపీ గెలుపుతో పాటు కుప్పం నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ గెలిచింది. దీంతో వై నాట్ కుప్పం అని నినాదంతో ముందుకు సాగిన వైసీపీకి 2024 ఎన్నికల్లో షాక్ తప్పలేదు. మరోసారి కుప్పం నుంచి చంద్రబాబు కచ్చితంగా గెలుస్తారని ఈ సర్వే తేల్చింది.

× పిఠాపురం నుంచి పవన్ కళ్యాణ్ మరోసారి తప్పకుండా గెలుస్తారని ఈ సర్వే ద్వారా తేలింది. మొన్నటి ఎన్నికల్లో పొత్తులో భాగంగా పోటీ చేసిన పవన్ కళ్యాణ్ కు 70 వేలకు పైగా మెజారిటీ వచ్చింది ఈ నియోజకవర్గం నుంచి. మంత్రితో పాటు డిప్యూటీ సీఎం గా ఉండడంతో పిఠాపురం నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తున్నారు. అందుకే ఇక్కడ ప్రజలు మరోసారి పవన్ కళ్యాణ్ కి అవకాశం ఇస్తారు అని ఈ సర్వే ద్వారా తేలింది.

× మంగళగిరి నుంచి నారా లోకేష్ కచ్చితంగా గెలుస్తారు. మంత్రిగా ఉంటూ ఇదే నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు.. అయినా సరే మంగళగిరి నియోజకవర్గాన్ని తన సొంత డబ్బులతో అభివృద్ధి చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కనివిని ఎరుగని అభివృద్ధి మంత్రంతో ముందుకు వెళ్తున్నారు. అందుకే అక్కడి ప్రజలు మరోసారి లోకేష్ కు అవకాశం ఇస్తారని తేలిపోయింది.

× టెక్కలి నుంచి మరోసారి కింజరాపు అచ్చం నాయుడు గెలుపు తథ్యమని తేలిపోయింది. ఇక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చాలా వీక్ గా ఉంది. ఆపై మంత్రికి మంచి ఇమేజ్ ఉంది. టెక్కలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారన్న పేరు ఉంది. అందుకే ఇక్కడ ప్రజలు మరోసారి ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉంది.

× పాలకొల్లు నుంచి మరోసారి నిమ్మల రామానాయుడుకు ప్రజలు అవకాశం ఇవ్వనున్నారు. తెలుగుదేశం పార్టీకి మంచి పట్టున్న నియోజకవర్గం. ఆ పార్టీ ఆవిర్భావం నుంచి ఒకసారి మాత్రమే ఓడిపోయింది. నిమ్మల రామానాయుడు నిత్యం ప్రజల్లోనే ఉంటారు. మంచి నేతగా పేరు ఉంది. ఇక్కడ వైసిపి కొత్త ప్రయోగాలు చేస్తోంది కానీ వర్కౌట్ కాలేదు.

× రేపల్లె నుంచి అనగాని సత్యప్రసాద్ మరోసారి గెలుస్తారని ఈ సర్వే ద్వారా తేలింది. అక్కడ ఆయన హ్యాట్రిక్ విజయం సాధించారు. స్థానికంగా మంచి పట్టు సాధించారు. సత్యప్రసాద్ను ఓడించేందుకు వైసిపి చేయని ప్రయత్నం అంటూ లేదు. కానీ అవేవీ వర్కౌట్స్ కాలేదు. ఈసారి కూడా ఆయనదే విజయం అని తేలిపోయింది.

× అద్దంకి నుంచి గొట్టిపాటి రవికుమార్ మరోసారి కచ్చితంగా విజయం సాధిస్తారు. ఈ నియోజకవర్గంలో టిడిపి తో పాటు వైసీపీకి పట్టు ఉంది. కానీ వ్యక్తిగతంగా గొట్టిపాటి రవికుమార్ తన ఇమేజ్ పెంచుకున్నారు. ఆయన ఏ పార్టీ నుంచి పోటీ చేసిన గెలుపు తథ్యం అన్నట్టు పరిస్థితి ఉంది. అందుకే మరోసారి ఆయన విజయం ఖాయమని తేలిపోయింది.

× గజపతినగరం నుంచి కొండపల్లి శ్రీనివాస్ గెలుపు మరోసారి ఖాయం అన్నట్టు ఉంది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయనకు మంత్రివర్గంలో స్థానం దక్కింది. మంచి ఇమేజ్ ఉంది. అందుకే అక్కడి ప్రజలు ఆయన నాయకత్వానికి మొగ్గు చూపుతున్నట్లు స్పష్టమైంది.

× నిడదవోలు నుంచి మరోసారి జనాలు కందుల దుర్గేష్ కు ఛాన్స్ ఇస్తారని ఈ సర్వే ద్వారా స్పష్టమైంది.

పొత్తు ఉన్నంతవరకు నిడదవోలులో కూటమి గెలుపు ఖాయం. పైగా దుర్గేష్ గెలిచిన నాటి నుంచి నియోజకవర్గాన్ని తనదైన రీతిలో అభివృద్ధి చేస్తున్నారు. అది కలిసి వచ్చే అంశం. ఇలా తొమ్మిది మంది కూటమి పాలనలో కచ్చితంగా గెలుస్తారు అని స్పష్టం కావడం విశేషం.

# చిత్తూరు జిల్లాలో తీవ్ర విషాదం

## భార్య ఇద్దరు పిల్లలకు విషం తాగించి, తాను ఆత్మహత్య చేసుకున్న తండ్రి



చిత్తూరు భార్య అనారోగ్యంతో తల్లడిల్లిన ఆ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది. ఆ తండ్రి భార్య ఇద్దరు పిల్లలకు విషం తాగించి, తాను ఆత్మహత్య చేసుకున్నాడు. ఏటీఎం పిన్ రాసిపెట్టి అంత్యక్రియలకు తమ డబ్బులే వాడాలని వినతి చేసాడు. చిత్తూరు జిల్లా దిగుమసపల్లె పంచాయతీలోని బంగారెడ్డిపల్లి గ్రామంలో భార్య నిర్మల(25), కొడుకు రాజేష్(13),కూతురు శ్రీవిద్య(11)లతో కలిసి దామోదరం(30) అనే వ్యక్తి నివసిస్తున్నాడు. బ్రెయిన్ స్ట్రోక్తో చికిత్స పొందుతున్న భార్య పరిస్థితి విషమించడంతో, భార్యా పిల్లలకు విషం తాగించి అనంతరం తాను ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సూసైడ్ నోట్లో ఏటీఎం పిన్ నంబర్, ఫోన్ పే నంబర్ రాసి, అంత్యక్రియలకు తమ డబ్బులే వాడాలని విజ్ఞప్తి చేసాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నష్టాల బాటలో ఎల్ ఐసీ

ముంబై, జూన్ 22, (న్యూస్ పల్స్) స్టాక్ మార్కెట్ అంటేనే ఒడుదొడుకులు ఉంటాయ. విపరీతమైన రిస్క్ ఉంటుంది. ఏ కారణాలతో సూచీలు రాణిస్తాయో, ఏ కారణాలతో పడతాయో, ఏ స్టాక్ ఎప్పుడు పెరుగుతుందో ఎప్పుడు ఎందుకు పడుతుందో ముందుగానే ఊహించడం కాస్త కష్టమే. ఎన్నో అంశాలు ఇక్కడ ముడిపడి ఉంటాయి. ఈ ఏడాది మార్చి నుంచి దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీగా పతనమైన సంగతి తెలిసిందే. అమెరికా- ఇరాన్- ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు ఇందుకు కారణం. క్రూడాయిల్ ధరలు విపరీతంగా పెరగడంతో స్టాక్ మార్కెట్లలో కూడా నష్టాలు వచ్చాయి. విదేశీ పెట్టుబడిదారులు పెద్ద మొత్తంలో తమ పెట్టుబడుల్ని ఉపసంహరించుకోవడంతో అమ్మకాల ఒత్తిడి నెలకొంది. దీంతో ఆ మధ్య భారత మార్కెట్ సూచీలు భారీగా తగ్గాయి.ఇటీవల అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదరగా సూచీలు పుంజుకున్నాయి. కిందటి వారంలో జూన్ 15- 19 మధ్య 5 ట్రేడింగ్ సెషన్లలో బొంబాయి స్టాక్ ఎక్స్చేంజి సూచీ సెన్సెక్స్ 1275 పాయింట్లు లేదా 1.68 శాతం ఎగబాకింది. ఈ క్రమంలోనే ఆయా కంపెనీల షేర్లు పుంజుకున్నాయి. టాప్- 10 కంపెనీల్లో 9 కంపెనీల మార్కెట్ వాల్యుయేషన్ రూ. 2.15 లక్షల కోట్ల మేర పెరగడం విశేషం. ఆయా కంపెనీల మార్కెట్ విలువనే మదుపరుల సంపదగా పరిగణిస్తుంటారు. దీంతో ఈ మేర ఇన్వెస్టర్లకు కూడా భారీగా లాభాలు వచ్చాయని చెప్పొచ్చు.ఇక గత వారంలో అత్యధికంగా భారతీ ఎయిర్‌టెల్ మార్కెట్ విలువ 5 రోజుల వ్యవధిలో రూ. 52,432.67 కోట్లు పెరిగి రూ. 11.62 లక్షల కోట్లకు చేరుకుంది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఒఎఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ కూడా రూ. 51,675.23 కోట్లు పెరగడంతో ఇప్పుడు రూ. 5.56 లక్షల కోట్లుగా ఉంది.

# కరెంట్ షాక్తో భార్యా భర్తలు మృతి



నిజామాబాద్ బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ తీగలు తగలడంతో దంపతులు మృతి చెందారు. నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం ఉట్పల్లి గ్రామంలో ఉతికిన బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ తీగలు తగలడంతో, రత్నావత్ సంజీవ్(45), జ్యోతి(41) అనే దంపతులు కరెంట్ షాక్తో అక్కడికక్కడే మృతిచెందారు. ముగ్గురు పిల్లలు స్వల్ప గాయాలతో ప్రమాదం నుండి బయటపడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాజీ సిఐ నాగరాజు కి మద్దతుగా కృష్ణలంకలో కొవ్వొత్తులు ర్యాలీ

## ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న యువత, స్థానిక మహిళలు




విజయవాడ కృష్ణలంక మాజీ సిఐ నాగరాజు కి మద్దతుగా కృష్ణలంకలో కొవ్వొత్తులు ర్యాలీ నిర్వహించారు. స్థానికులు మాట్లాడుతూ నాగరాజు కృష్ణలంక పిఎస్ లో చార్జి తీసుకున్నప్పటి నుండి రౌడీయిజం మీద ఉక్కు పాదం మోపారు. ముఖ్యంగా కృష్ణలంక ఏరియాలో గంజాయి బ్యాచ్ ఆగడాలను పూర్తిగా అరికట్టారని అన్నారు.

ఆడపిల్లలపై ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే వాడి కి తమదైన శైలిలో ట్రీట్మెంట్ ఇచ్చి నేరలను అరికట్టారు. గత ప్రభుత్వ హయాంలో రాత్రిపూట పది తర్వాత ఆడవాళ్లు బయటికి వెళ్లాలంటేనే భయపడే వారు. ఇప్పుడు నాగరాజును ఇక్కడి నుండి తప్పిస్తే మళ్లీ వారి ఆగడాలు ఎక్కువ అవుతాయి. గతంలో రౌడీ షీటర్లను ఎన్కౌంటర్ చేసినప్పుడు దానిని సమర్థించిన పెద్దలు దీన్ని ఎందుకు తప్పుగా అర్థం చేసుకుంటున్నారని ప్రశ్నించారు.

# మూడు సముద్రాలపై భారత్ పట్టు

ముంబై, జూన్ 22, (న్యూస్ పల్స్) ఆకాశం, నీరు, నిప్పు.. ఈ మూడింటి ఆధారంగానే మనిషి మనుగడ సాగుతూ ఉంటుంది. వీటి మీద పట్టు చిక్కితే మనిషి జీవితం సులభం అవుతుంది. మనిషి అంటే కేవలం ఒకరు మాత్రమే కాదు.. ఈ యావత్ ప్రపంచం. నిప్పు మీద పట్టును కాస్త పక్కన పెడితే.. గగనం.. సంద్రం మీద పట్టు సాధించిన వారే గొప్పగా మనుగడ సాగిస్తూ ఉంటారు.ప్పటివరకు ప్రపంచంలో అమెరికా.. రష్యా.. చైనా.. ఇంకా కొన్ని దేశాలు గగనతలం మీద పట్టు సాధించాయి.. సముద్రంలో కూడా సత్తా చాటాయి. అందువల్లే ఈ దేశాలకు ప్రపంచం మీద పెత్తనం ఎక్కువగా ఉంటుంది. అవి ఏం చెప్తే అదే చేయాలి. ఎలాంటి ఆదేశాలిస్తే వాటిని పాటించాలి.. అయితే ఇప్పుడు భారత్ వాటి సరసన చేరింది. మరి కొద్ది రోజుల్లో అయితే వాటిని మించిపోతుంది. దీనికి ప్రధాన కారణం దేశ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాలు.గడచిన కొంతకాలంగా మన దేశ నౌకాదళ వ్యవస్థలోకి 40 యుద్ధ.. సర్వే నౌకలు.. జలాంతర్గాములు వచ్చాయి. ఇంకా 45 తదుపరి దశలో ఉన్నాయి. అంతేకాదు అత్యాధునిక స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన స్టెల్త్ ఫ్రీగేట్ ఐఎన్ఎస్ దునగిరి, సర్వే నౌక, ఐఎన్ఎస్ సంషోదక్, జలాంతర్గామి వ్యతిరేక యుద్ధనౌక ఐఎన్ఎస్ అగ్రయ్ అనే మూడు నౌకలను ప్రధానమంత్రి ప్రారంభించారు. కోల్ కతా లోని శామ ప్రసాద్ ముఖర్జీ పోర్టు వద్ద జరిగిన కార్యక్రమంలో వీటిని జాతికి అంకితం చేశారు. ఈ మూడు నౌకలు అత్యంత ప్రత్యేకమైనవి. వీటివల్ల మన నౌకాదళం మరింత బలాన్ని పెంచుకుందిఇది అత్యంత పెద్దది. స్టెల్త్ ఫ్రిగేట్ విభాగంలో ఇది బాహుబలి లాగా ఉంటుంది. శత్రువుల రాడార్లు.. సెన్సార్లకు ఏమాత్రం చిక్కదు. పైగా ఇది అత్యాధునిక టెక్నాలజీతో పనిచేస్తూ ఉంటుంది. మన నౌకా దళంలో ఐఎన్ఎస్ నీలగిరికి ప్రత్యేకమైన పేరు ఉంది. ఈ ప్రాజెక్టు 17 ఏ లో భాగంగానే దీనిని నిర్మించారు. ఇందులో బ్రహ్మోస్ మిస్సైల్స్.. మిడిల్ రేంజ్ మిస్సైల్స్.. మల్టీ ఫంక్షన్ సర్వే లైన్స్.. ట్రాక్ గైడెన్స్ రాడార్.. సోనార్ సెన్సార్లు.. ఎలక్ట్రానిక్ వార్ ఫెయిర్ వ్యవస్థలు ఇందులో ఉంటాయి. ఇది ఏకంగా 149 మీటర్ల పొడవు..6670 టన్నుల బరువు ఉంటుంది. ఇది గంటకు 52 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుందిఇది హై అండ్ టెక్నాలజీ తో రూపొందించిన హైడ్రోగ్రాఫిక్ సర్వే నౌక. ఇది పూర్తిగా సముద్ర గర్భాన్ని మ్యాపింగ్ చేస్తూ ఉంటుంది. మహా సముద్రాల లోతును కొలుస్తూ ఉంటుంది. సముద్ర మార్గాలను నిత్యం అన్వేషిస్తూ ఉంటుంది. దీని పొడవు 110 మీటర్లు. బరువు 3400 టన్నులు ఉంటుంది. ఇది గంటకు 18 నాటికల్ మైళ్ల వేగంతో ప్రయాణం సాగిస్తూ ఉంటుంది. దీనిని దేశ అవసరాల కోసం ఉపయోగించుకోవచ్చు. నీటి అడుగున ఇది మ్యాపింగ్ చేస్తూ ఉంటుంది. దూర ప్రాంతాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తూ ఉంటుంది. అటానమస్ అండర్ వాటర్ వాహకాలు ఇందులో ప్రత్యేకంగా ఉన్నాయి. మనుషులు లేకుండానే దీని ద్వారా సముద్ర అంతర్భాగంలో పరిశోధనలు సులభంగా చేయవచ్చుదునగిరి, సంషోదక్ వంటి వాటితో పోల్చి చూస్తే అగ్రయ్ అత్యంత చిన్న నౌక.. ఇది పూర్తిగా జలాంతర్గామి విధ్వంసక యుద్ధ నౌక. ఇది శత్రు జలాంతర్గములను గుర్తిస్తూ ఉంటుంది. వాటిని నిత్యం ట్రాక్ చేస్తూ ఉంటుంది. తేలికపాటి టార్పెడో లేదా రాకెట్ల ద్వారా వాటిని ఇది ధ్వంసం చేస్తూ ఉంటుంది. ఇందులో షాలో వాటర్ సోనర్ వ్యవస్థ ఉంటుంది. ఇది అత్యంత కఠినమైన జలాల్లో కూడా పనిచేస్తూ ఉంటుంది.

# డీటీవోను ఢీకొన్న టిప్పర్.. అక్కడికక్కడే మృతి



భూపాలపల్లి వాహనాలు తనిఖీ చేస్తున్న రవాణా శాఖ అధికారిని బొగ్గు టిప్పర్ లారీ ఢీకొట్టింది. దాంతో జిల్లా రవాణ శాఖాధికారి(ఇూ) వెంకన్న అక్కడికక్కడే మృతిచెందారు. ఘటనలో మృతదేహం నుజ్జు నుజ్జయింది. భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ శివారులోని ఆర్టీవో కార్యాలయం ఎదుట పరకాల ? భూపాలపల్లి హైవేపై ఘటన జరిగింది. మృతుడు వెంకన్న 15 రోజుల క్రితమే భూపాలపల్లికి బదిలీ మీద వచ్చారు. పోలీసులు టిప్పర్ డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు.

## చక్రాయపేట అక్రమ ఇసుక క్వారీ వద్దకు వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

కడప జిల్లా చక్రాయపేట అక్రమ క్వారీ కుంటలో పడి జయంత్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి మృతి చెందిన ఘటనపై ఎంపి అవినాష్ రెడ్డి స్పందించారు. సోమవారం ఉదయం క్వారీ వద్దకు వెళ్లారు. చిన్నారుల మృతదేహాలకు నివాళులుఅర్పించితల్లిదండ్రులను ఓదార్చారు. రాత్రి నుండిఘటనాస్థలిలోనే చిన్నారులమృతదేహాలతోతల్లిదండ్రులు, గ్రామస్థులునిరసనవ్యక్తంచేస్తున్నారు. చిన్నారులమృతదేహాలనుచూడడానికి చుట్టుపక్కలగ్రామాలనుండిప్రజలు తరలివచ్చారు.

## జూలై 6 కు అల్లు ఆర్జున్ కేసు నమోదు

హైదరాబాద్సంధ్య థియేటర్ తొక్కిసిలాట కేసు విచారణ జులై 6కు వాయిదా పడింది. సోమవారం నాడు అల్లు అర్జున హాజరు కావాల్సి వుండగా అయన విచారణకు హాజరు కాలేదు. అల్లు తరపు న్యాయవాదులు అబ్సెంట్ పిటిషన్ వేసారు. ఆదేశాలు ఇచ్చినా అల్లు అర్జున్ రాకపోవడంతో మెమో దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఇదే కేసులో కోర్టుకు 12 మంది నిందితులు హాజరయ్యారు.

# ధర్మస్థలి వివాదం వెనుక ప్రకాష్ రాజ్ నాలుగు రాష్ట్రాల కేసులు



బెంగళూరు, జూన్ 22 (న్యూస్ పల్స్) మధ్య కర్ణాటక రాష్ట్రంలో ధర్మస్థల వివాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అది కాస్త దేశంలోనే సంచలనం కలిగించింది. ఆ తర్వాత ఈ ఎపిసోడ్ లోకి ప్రకాష్ రాజ్ ప్రవేశించారు. తీవ్రాతీతీవ్రమైన వ్యాఖ్యలు చేశారు.. అక్కడితోనే ఆగిపోలేదు.. హిందువుల మీద.. హిందూ ధర్మం మీద దారుణంగా మాట్లాడారు. జస్ట్ ఆస్కింగ్ పేరుతో ధర్మస్థల అంశం మీద ఏదో ఒక విషయాన్ని ప్రకాష్ రాజ్ తెర పైకి తీసుకొచ్చేవారు.అప్పట్లో ధర్మస్థల వివాదానికి సంబంధించి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నప్పటికీ.. ప్రకాష్ రాజ్ ఊరుకునేవారు కాదు. దీనికి తోడు ఆ ఆలయంలో పనిచేసిన చిన్నయ్య మరింత వివాదాన్ని కలిగించే విషయాలను చెప్పడంతో ప్రకాష్ రాజ్ ఇంకా ఎక్కువ రెచ్చిపోయేవారు. దీంతో ధర్మస్థల ఆలయ ప్రాశస్త్యం చాలావరకు దెబ్బతిన్నది. దీనికి తోడు కొన్ని మీడియా సంస్థలు కావాలని నెగిటివ్ స్టోరీస్ పబ్లిష్ చేసేవి.ధర్మస్థల వివాదం మీద ఇప్పుడు ఒక క్లారిటీ రావడంతో.. ప్రకాష్ రాజ్ అసలు రంగు బయటపడుతోంది. దీనికి తోడు చిన్నయ్య కూడా కీలక విషయాలను చెప్పడంతో.. ఈ వ్యవహారం వెనుక పెద్ద వ్యవస్థీకృత ముఠా ఉన్నట్టు అందరికీ అర్థమవుతోంది. దీని వెనక భారీగానే డబ్బులు చేతులు మారాయని సమాచారం. ఈ వ్యవహారానికి సంబంధించి ఇటీవల ప్రకాష్ రాజ్ బెంగళూరులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండానే మధ్యలో వదిలి వెళ్ళిపోయారు.ఇప్పుడిక ప్రకాష్ రాజ్ వ్యవహారం మరో మలుపుతీసుకుంది. ఆయన మీద నాన్ బెయిలబుల్ వారంటీ నమోదయింది. ఆయన ఏకంగా నాలుగు రాష్ట్రాలలో ఓటర్ గుర్తింపు కార్డులు కలిగి ఉన్నారంటూ కేసు దాఖలయింది. 48వ ఏసీజేఎం కోర్టు శనివారం ప్రకాష్ రాజ్ కు వారెంట్ జారీ చేసింది. ప్రకాష్ రాజ్ పలచోట్ల ఓట్ హక్కు కలిగి ఉన్నారంటూ దిలీప్ కుమార్ అనే లాయర్ 2019లో బెంగళూరు నగరంలో హలసూరు గేటు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత ఆయన బిబి ఎంపీ.. కేంద్ర ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ స్పందన లేకపోవడంతో కోర్టులో పిటిషన్ వేశారు. ప్రకాష్ రాజ్ తమిళనాడు.. ఆంధ్ర ప్రదేశ్.. కర్ణాటక.. తెలంగాణ రాష్ట్రాలలో ఓటు హక్కులు కలిగి ఉన్నారని దిలీప్ కుమార్ ఆరోపిస్తున్నారు. అయితే ఈ కేసు విచారణకు ప్రకాష్ రాజ్ హాజరు కాకపోవడంతో కోర్ట్ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయడం విశేషం.

# సూపర్ లగ్జరీ బస్సు ప్రమాద ఘటనపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిగ్ర్భాంతి

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అమరావతి తిరుపతికడప సూపర్ లగ్జరీ బస్సు ప్రమాద ఘటనపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిగ్ర్భాంతి వ్యక్తం చేసారు. – ప్రమాదంలో మృతి చెందిన చిన్నారి పునీత్ సాయి, విద్యార్థిని యశ్విత కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్?చారు. రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిపై మంత్రి ఆరా తీసారు. తీవ్రగాయాలైన వారికి మెరుగైన వైద్యం కోసం ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు. రోడ్డు భద్రతా ప్రమాణాలు, బస్సు?లారీ వివరాలపై ఫోన్లో అధికారులతో మంత్రి ఆరా తీసారు. – భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# సంతమాగులూరు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి, 7 మందికి తీవ్ర గాయాలు

సంతమాగులూరు కామేపల్లి వెల్లలచెరువు మధ్య ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురెదురుగా వస్తున్న ఆటో లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో శావల్యపురం మండలం వేల్పూరు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఆటోలో ప్రయాణిస్తున్న మరో 7 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. మృతుల వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## బేగంపేట లో మల్కాజిగిరి సిపి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి పర్యటన

బేగంపేట మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పరిస్థితిని అంచనా వేయడానికి మరియు క్షేత్రస్థాయిలో సహాయక చర్యలను సమీక్షించడానికి మల్కాజిగిరి సిపి సుమతి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తో కలిసి బేగంపేట చికోటీ గార్డెన్ వద్దకు చేరుకుని వర్ష ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. ట్రాఫిక్ అంతరాయాలను పరిష్కరించడానికి తీసుకుంటున్న చర్యలను వారు దగ్గరుండి సమీక్షించారు. వర్షాకాలం కావున పోలీసు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ సజావుగా సాగేలా చూడాలని, అవసరంలో ఉన్న పౌరులకు సహాయం చేయాలని, పౌర, విపత్తు నిర్వహణ సంస్థలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.పోలీసులకు సహకరించడానికి స్థానికులు స్వచ్ఛందమూగ ముందుకు వచ్చి తగిన సహకారం అందించాలనీ ఆమె స్థానికులను కోరారు.

# చెరువు మట్టిని అక్రమంగా తరలించి రాత్రికి రాత్రి మట్టికట్ట నిర్మాణం



రామడుగు: రామడుగు మండలం శ్రీరాములపల్లి గ్రామంలోని కాసారపుకుంట వద్ద నిర్మించినటువంటి గేట్ వాల్ నీటిని వదిలే గ్రావిటీ డ్రైనేజీని రైతు కూల్చడమే కాకుండా కట్టను ర్యాంప్ చేసి డ్రైనేజీకి అడ్డుగా చెరువు మట్టిని అక్రమంగా రాత్రికి రాత్రి తరలించి మూడు మీటర్ల ఎత్తుతో సుమారు 50 గజాల పొడవుతో మట్టి కట్ట నిర్మించడంతో కింద ఉన్న పొలాల రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గతంలో చెరువు కట్ట వెంబడి ఎడ్లబండ్ల బాట కలదని అట్టి బండ్ల బాట కనుమరుగైందని ఇట్టి బాటగుండా మత్తడి నీరు రైతుల పొలాల వెంబడి వెళ్లేదని నీటిని పొలాల వెంబడి వెళ్లకుండా కందకం త్రవ్వి మూడు మీటర్ల మట్టి దిబ్బలు పోయడం వల్ల అధిక వర్షాలు కురిస్తే ఆ వర్షపు నీటి ఒత్తిడి పెరిగే దిగువనున్న రైతుల పొలాలలో ఇసుక మట్టి మెటల్ ఏర్పడి పంట నష్టం కలుగుతుందని గ్రామ రైతులు తెలిపారు.ఇట్టి విషయంపై ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ మల్లయ్యను వివరణ కోరగా గతంలో ఇరువర్గాలను పిలిచి హెచ్చరించడం జరిగిందని మోకా విచారణ జరిపి రైతులకు నష్టం కలగకుండా గతంలో ఉన్నటువంటి తూమ్ గేట్ వాల్ యొక్క డ్రైనేజీని పునరుద్ధించడం తోపాటు శాశ్వత పరిష్కారం చూపుతామని వారు తెలిపారు.ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి రైతులకు నష్టం కలగకుండా పరిష్కారం చూపాలని రైతులు పత్రిక ముఖంగా అధికారులను వేడుకొంటున్నారు.

# షేకాపూర్ లో సిసి రోడ్డు పనుల ప్రారంభం



**జహీరాబాద్, జూన్ 22 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ మండలంలోని మల్చల్మ గ్రామంలో మహాత్మా గాంధీ ఎన్ఆర్ఈజీఎస్ ఐదు లక్షల నిధులతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొనుంటి మిథున్ రాజ్ ప్రారంభించారు. గ్రామంలో చేపట్టిన సిసి రోడ్డు పనులకు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నారాయణ యాదవ్, గ్రామ సర్పంచ్ చస్ముద్దీన్ తో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు సహకారంతో గ్రామంలో విడుతల వారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో సర్పంచులు, మచ్చుందర్, గోవర్ధన్ రెడ్డి, మోహన్ రాథోడ్, భీమ్ రావు నాయక్, నాయకులు కరణ్ రాజ్, అమిత్ కుమార్, విజేందర్ రెడ్డి, అబుప్ ఖాన్, గ్రామ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి ఇంటి కొరకు మరో ఇండ్ల పోరాటానికి వామపక్షాలు సంసిద్ధం

**ప్రతి నిరుపేదకు ఇల్లు,**
**ఇల్లు ఉన్నవారికి పట్టాలకు సర్వేలు, దరఖాస్తుల స్వీకరణ**
**10 వేల మందితో ఈ నెల 27న హనుమకొండలో భారీ ప్రదర్శన**
**జూలై 1న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, కలెక్టర్ కార్యాలయాల ముందు పెద్దఎత్తున ముట్టడి, నిరసన ప్రదర్శనలు**
**పేదలకు ఇళ్లను సాధించడమే లక్ష్యంగా సమరశీల పోరాటాలు**
**మహత్తర గుడిసెల పోరాటానికి' ఏ పేరు పెట్టాలనేది జూలై 2న జరుగు సమావేశం లో స్పష్టత**
**కూనంనేని సాంబశివరావు వెల్లడి..**

.హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రతి నిరుపేదకు ఇల్లు, ఇంటి స్థలం సాధించడమే లక్ష్యంగా వామపక్షపార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యమం తరహాలో మరో పోరాటానికి శ్రీకారం చుట్టనున్నట్లు వామపక్ష పార్టీల నేతలు ప్రకటించారు. ఇందులో భాగంగా గుండ్ల సింగారం, గోపాల్ పూర్ తొలగించిన గుడిసెల స్థానాలలో పేదలకు ఇళ్ల కట్టించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిపిఐ(ఎం) ఇతర వాపపక్ష పార్టీల ఆధ్వర్యంలో 10 వేల మందితో ఈ నెల 27న హనుమకొండలో భారీ ప్రదర్శనను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హనుమకొండ జిల్లాలోని గుండ్ల సింగారంలో పేదలు నిలువ నీడ కోసం వేసుకున్న గుడిసెలను అధికారులు బందిపోటు దొంగలల చోరబడి రాత్రి రాత్రికి వాటిని తొలగించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్సుహంతో అధికారులు ఎక్కడెక్కడ గుడిసెలు తొలగించారో అక్కడ తిరిగి గుడిసెవాసులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని లేకపోతే ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తామని వారు హెచ్చరించారు.

సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్ ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ ఏ కూనంనేని సాంబశివరావు, సహాయ కార్యదర్శులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, ఈ.టి.నరసింహా, కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్యపద్మ, సిపిఐ ఎంఎల్ సి నెల్లికంటి సత్యం,హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్, వరంగల్ జిల్లా సెక్రటరీ బాషామియా, హనుమకొండ జిల్లా పార్టీ కార్యదర్శి కర్రె భిక్షపతి, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అబ్బాస్ , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కె.గోవర్ధన్, ఎంసిపిఐ నాయకులు సుధాకర్, ఎస్ నాయకులు భరత్ పాల్గొన్నారు. పేదలకు ఇళ్లను సాధించడమే లక్ష్యంగా సమరశీల పోరాటాలు : కూనంనేని సాంబశివరావుసమావేశంలో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇళ్లు లేని నిరు పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు దక్కేలా కమ్యూనిస్టు పార్టీలు సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని వామపక్ష పార్టీలు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాయని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన దశల వారి ఉద్యమ కార్యాచరణను ఆయన వెల్లడించారు. ఇళ్ల స్థలాలు, ఇళ్ల కోసం జూలై 1న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, కలెక్టర్ కార్యాలయాల ముందు పెద్దఎత్తున ముట్టడి, నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదల నుంచి దరఖాస్తులను సేకరించి జూలై 6న హైదరాబాద్ (ఇందిరాపార్క్) వేలాది మందితో ధర్నా నిర్వహించనున్నట్లు వారు చెప్పారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పేదల నుంచి సేకరించిన దరఖాస్తులను నేరుగా సమర్పిస్తామన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి స్పందన మేరకు తమ ఉద్యమ కార్యాచరణ ఉంటుందని వారు చెప్పారు. ఈ 'మహత్తర గుడిసెల పోరాటానికి' ఏ పేరు పెట్టాలనేది జూలై 2న సమావేశమై నిర్ణయించనున్నట్లు కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. అధికారులు, పోలీసులు దొంగల మాదిరిగా అర్ధరాత్రి ఇళ్ళను కూల్చడం దుర్మార్గంహనుమకొండ జిల్లా గుండ్ల సింగారంలో గత 4 ఏళ్లుగా నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తుంటే అధికారులు, పోలీసులు దొంగల మాదిరిగా అర్ధరాత్రి సమయంలో గ్రామంపై పడి ఎలాంటి విచక్షణ లేకుండా పేదల ఇళ్ళను కూల్చివేయడం దుర్మార్గమని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, పిల్లలు అని కూడా చూడకుండా బలవంతంగా లాగిపడేసి అడ్డంవచ్చిన యువకులు, వృద్ధుల కాళ్ళు చేతులు మడిచి మరీ బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి, సుమారు 300 నుండి 400 మందిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒకప్పుడు అక్కడ ఉన్న 'కోమల కుంట' అనే చెరువును ప్రభుత్వం పూడ్చి, ఎస్ కాల్వను తవ్వేందుకు సిద్ధమైందని, ఇదే క్రమంలో ఉమ్మడి రాష్ట్రంలో 2009లోనే అప్పటి సిఎం రాజశేఖర్ రెడ్డి సర్వే నంబర్ 174, 175 కింద ఉన్న 56 ఎకరాల భూమిలో దాదాపు 1400 మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా మరో 40 మందికి ఇక్కడే పట్టాలు ఇవ్వగా ప్రస్తుతం బాధితులు కేవలం 8 ఎకరాల పరిధిలోనే గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని తెలిపారు. ఇక్కడ, కాల్వ ద్వారా నీరు వచ్చే పరిస్థితి లేకపోయినా అధికారులు అత్సుహంతో గుడిసెలు కూల్చివేశారని, ఇప్పటికే ఈ సర్వే నంబర్లలోని వందలాది ఎకరాలు ఇతరుల ఆధీనంలో ఉన్నాయని, వాటిని ఎందుకు కూల్చివేయలేదని ఆయన ప్రశ్నించారు. ఈ కూల్చివేతలకు సంబంధించి స్థానిక ఎంఎల్ ఏ వివరణ కోరగా తనకు తెలియదని తప్పించుకున్నారన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, సలహాదారు నరేందర్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇదే తరహాలో రెండు రోజుల కింద గోపాల్ ప్రాంతంలో సిపిఐ(ఎం) నాయకత్వంలో పేదలు వేసుకున్న గుడిసెలను కూడా ఎలాంటి దయాదాక్షిణ్యాలు లేకుండా కూల్చేసి, చుట్టూ ఫెన్సింగ్ వేశారన్నారు. గతంలో వెలుగుమట్లలోనూ ఇలాగే జరిగిందని, కూల్చేసిన చోటే మళ్ళీ ఇళ్ళు కట్టించి ఇస్తామని ప్రభుత్వం చెప్పడం వారి ద్వంద్వ విధానానికి నిదర్శనమని విమర్శించారు. గోపాల్ గుండ్ల సింగారం బాధితులకు వెలుగుమట్ల తరహాలోనే ప్రత్యామ్నాయ ఇళ్ళు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ మహానగరంతో పాటు రంగారెడ్డి, మేడ్చల్, వరంగల్, మహబూబాబాద్, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో లక్షలాది మంది పేదలు 25, 30, 50 గజాల లోపు చిన్న చిన్న గుడిసెల్లో, మురికివాడల్లో నివసిస్తున్నారని వివరించారు. వీరంతా భూదాన్ భూములు, ప్రభుత్వ భూములు, మిగులు భూముల్లో దశాబ్దాలుగా ఉంటున్నారని వీరందరికి పట్టాలను ఇవ్వాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. పేదలపై అక్రమ కేసులు అన్యాయం : అబ్బాస్ అబ్బాస్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లా గుండ్ల సింగారం, గోపాల్ వెలుగుమట్ల, జగిత్యాల ప్రాంతాల్లో పేదలు వేసుకున్న దాదాపు 2 వేల గుడిసెలను ప్రభుత్వం అమానుషంగా కూల్చివేయడాన్ని సిపిఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. పేదలపై అక్రమంగా కేసులు బనాయించి 40 నుండి 50 రోజుల పాటు జైళ్లలో పెట్టడం అత్యంత దారుణమన్నారు. 2007లో జరిగిన భూపోరాటంలో ముదిగొండ కాల్పుల్లో ఏడుగురు పేదలు ప్రాణాలు కోల్పోయారని, ఆతర్వాతే అప్పటి సిఎం వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు కట్టించి ఇచ్చేందుకు 'ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని' ప్రారంభించారని గుర్తు చేశారు. నాడు ఆ పథకం కింద పట్టాలు పొందిన వారి ఇళ్లను కూడా నేడు ప్రభుత్వం కూల్చివేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు.పేద ప్రజలపై బుల్డోజర్లు ఎక్కించకండి: గోవర్ధన్ప్రభుత్వం పేద ప్రజలపై యుద్ధం చేయవద్దని, వారిపై బుల్డోజర్లు ఎక్కించి ఉసురు పోసుకోవద్దని కె.గోవర్ధన్ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 'గుడిసె రహిత' లేదా ఇల్లు లేని కుటుంబం అంటూ ఏదీ లేకుండా, ప్రతి కుటుంబానికి నిలువ నీడ ఉండేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దొంగల్లాగా, బందిపోట్లలాగా తెల్లవారుజామున వెళ్లి ఇళ్లను కూల్చడం సరైన పద్ధతి కాదన్నారు. కమ్యూనిస్టులుగా తాము ఎలాంటి గొంతెమ్మ కోరికలు కోరడంలేదన్నారు. కేవలం పేదలు తల దాచుకునేందుకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కబ్జాల చిట్టా ఇస్తాం.. చర్యలు తీసుకోండి: సుధాకర్నిలువ నీడ లేని పేదల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్ట్ పార్టీలేనని, రాష్ట్రంలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయో, ఎక్కడెక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములను అక్రమించుకున్నారో ఆ వివరాలన్నీ తాము ఇస్తామని, ధైర్యముంటే వారిపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సుధాకర్ సవాల్ చేశారు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతోందని వెలుగులోకి తెచ్చింది కమ్యూనిస్టులేనని, బడా బాబుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడుతున్నది కూడా తామేనని స్పష్టం చేశారు.అధికారుల అత్యుత్సాహంపై విచారణ జరపాలి : భరత్ కొంతమంది పోలీస్ అధికారులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులు కొందరు పెద్దల అండతో పేదలపై అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ఇళ్లను కూల్చివేస్తున్నారని భరత్ ఆగ్రహంవ్యక్తం చేశారు. అసలు ఈ కూల్చివేతలు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జరుగుతున్నాయా లేక అధికారులు ఇష్టారాజ్యంగా చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఒక వేళ ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్తర్వులు లేకుండా, అధికారులే సొంత నిర్ణయాలతో అత్యుత్సాహం ప్రదర్శిస్తూ పేదలపై దాడులకు తెగబడుతున్న అధికారులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## 10 రెస్టారెంట్లు బేకరీలను తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఇన్‌చార్జ్ అంకిత్ రెడ్డి



**పెద్దపల్లి, జూన్ 22, ప్రజాబలం ప్రతినిధి :** గోదావరిఖనిలో నమోదైన ఫుడ్ పాయిజనింగ్ ఘటనకు అనుసంధానంగా ప్రత్యేక తనిఖీ కార్యక్రమం చేపట్టినట్లు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఇన్‌చార్జ్ అంకిత్ రెడ్డి తెలిపారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రత్యేక తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. గత వారం గోదావరిఖనిలో నమోదైన ఫుడ్ పాయిజనింగ్ ఘటనకు అనుసంధానంగా ఈ ప్రత్యేక తనిఖీ కార్యక్రమం చేపట్టబడిందన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో 10 రెస్టారెంట్లు బేకరీలను తనిఖీ చేశారన్నారు. ఈ తనిఖీలో బాలాజీ వికాస్ స్వీట్ హౌస్, తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్, దసరా దావత్ రెస్టారెంట్, ఎస్ఏ అన్‌లిమిటెడ్ కేఫ్ అండ్ బేకర్స్, వాసంతి లైవ్ కిచెన్, ఏకే మల్టీబైట్స్ బేకర్స్, దియా ఫ్యామిలీ రెస్టారెంట్, పన్నూర్, జాయికా మండీ హౌస్, బేకర్స్ డిలైట్ ది లైవ్ కేక్ షాప్, డేనియల్స్ కేక్ షాప్ తో మొత్తం 10 ఆహార వ్యాపార సంస్థలలో కొన్ని రెస్టారెంట్లలో ఆహార భద్రతా నిబంధనల ఉల్లంఘనలు గుర్తించబడ్డాయన్నారు. ఈ తనిఖీల్లో కొన్ని



రెస్టారెంట్లలో ఆహార రంగులు ఉపయోగిస్తున్నట్లు, వాటిని వెంటనే పారవేసినట్లు తెలిపారు.ఎస్ఏ అన్‌లిమిటెడ్ కేఫ్ అండ్ బేకర్స్ వంటగది పూర్తిగా అనారోగ్యకరమైన మరియు అపరిశుభ్రమైన పరిస్థితుల్లో ఉన్నట్లు గుర్తించిన లోపాలను సరిదిద్దడానికి ఒక వారం గడువు ఇవ్వబడిందన్నారు. అలాగే జాయికా మండీ హౌస్‌లో లభించిన మయోనైస్ ముడి గుడ్లతో తయారు చేసినదిగా అనుమానం వ్యక్తమైందనీ, ముడి గుడ్లతో మయోనైస్ తయారు చేయడం అనుమతించబడదని మయోనైస్ నమూనాను సేకరించడం జరిగిందన్నారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఇన్‌చార్జ్ అంకిత్ రెడ్డి తెలిపారు.

### నా బిల్డింగ్ కు బలి ఇవ్వలేదు..

బాధితుల కథనం ప్రకారం.. గుంటి శ్రీధర్ రావు అనే వ్యక్తి జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 9లో అరింతస్తుల భవనం నిర్మిస్తున్నాడు. దీనిలో ఏసీలు బిగించేందుకు వచ్చిన టెక్నీషియన్లు, కంపెనీ ప్రతినిధులను గదిలో బంధించి చితకబాదదంతో పాటు కులం పేరుతో దూషిస్తూ గన్ తో కాల్చేసి తన బిల్డింగ్ కు బలి ఇస్తా అంటూ అరాచకం సృష్టించారు...ఈ మేరకు బాధితులు పది రోజుల క్రితమే క్రితమే జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకూ కేసు నమోదు చేయలేదు దాంతో సోమవారం పెద్ద సంఖ్యలో ఎం ఆర్ పీ ఎస్ నేతలు కార్యకర్తలు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి ఆందోళనకు దిగారు. నలుగురు ముఖ్యమంత్రుల మద్దతు తనకు ఉందంటూ శ్రీధర్ రావు విర్రవేగుతున్నారు అని.. గన్ లైసెన్స్ వెంటనే క్యాన్సల చేసి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు

## అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష




**పెద్దపల్లి, జూన్ -22, ప్రజాబలం ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఐసీడీఎస్ రామగుండం ప్రాజెక్టులో 4 పోస్టులు, ఐసీడీఎస్ పెద్దపల్లి ప్రాజెక్టులో 17 పోస్టులు, ఐసీడీఎస్ మంథని ప్రాజెక్టులో 43 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఈ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులు పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో మాత్రమే స్వీకరించబడతాయని తెలిపారు. https://mis.tgwdcw.nic.in వెబ్‌సైట్ ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని, జూలై 6, 2026 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని వెల్లడించారు. అభ్యర్థులు సంబంధిత అంగన్‌వాడీ కేంద్రం ఉన్న గ్రామం లేదా మున్సిపల్ వార్డుకు చెందిన స్థానిక మహిళలై ఉండాలని, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. 01-07-2026 నాటికి అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయబడతాయని పేర్కొన్నారు. వినికిడి యంత్రాల సహాయంతో వినగలిగే హెచ్‌హెచ్ అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుతో పాటు ఎస్ఎస్‌సీ మెమో జనన ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం, ఇంటర్మీడియట్ సర్టిఫికేట్, దివ్యాంగుల సదరం సర్టిఫికేట్, కుల ధృవీకరణ పత్రం, అనాథ ధృవీకరణ పత్రం తదితర పత్రాలను జతపరచాలని సూచించారు. ప్రజావాణి లేదా కార్యాలయాల్లో నేరుగా సమర్పించిన దరఖాస్తులు స్వీకరించబడవని, ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తులు మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే ఈ నియామక ప్రక్రియను ఏ దశలోనైనా రద్దు చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉంటుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇసుక మాఫియా అక్రమాలకు బలైన నిండు ప్రాణం

భద్రాద్రి కొత్తగూడెం అంబులెన్స్కు సైతం దారి ఇవ్వకుండా లారీలను రహదారిపై అడ్డంగా నిలిపడంతో ఒక నిండు ప్రాణం పోయింది. అంబులెన్స్ కు దారి లేకపోవడంతో కుటుంసభ్యులు భుజంపై రోగిని మోసుకెళ్లిన ఘటన ఇది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మణుగూరు మండలం సాంబాయిగూడెం నుండి రామానుజవరం వరకు రహదారిపై అడ్డంగా ఇసుక లారీలు నిలిపారు. అదే మార్గంలో మణుగూరు మండలం దమ్మక్కపేట గ్రామంలో పురుగుల మందు తాగిన వంశీ(35) అనే వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తుండగా, కనీసం అంబులెన్స్కు కూడా ఇసుక లారీలు దారి ఇవ్వలేదు. చివరకు రోగి వంశీని భుజంపై మోసుకుని వెళ్ళే సరికి ప్రాణాలు కోల్పోయాడు. ఇసుక లారీలు రోడ్డును బ్లాక్ చేయడంతోనే వంశీ మృతి చెందాడని చేస్తున్న కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతి ఓటును కాపాడాలి.. బీఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండాలి: మీనాక్షి నటరాజన్

**ఓటు హక్కుపై దాడిని కాంగ్రెస్ తిప్పికొడుతుంది..**
**ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం వద్దు.. ఇంటింటికీ వెళ్లాలి..**
**ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే కుట్రలకు అడ్డుకట్ట వేయాలి..**
**అనుకూల ఓట్లను ఉంచి, ఇతర ఓట్లను తొలగించే యత్నం...**
**వరంగల్పశ్చిమ నియోజకవర్గ BLA అవగాహన,శిక్షణ సదస్సులో టీపీసీసీ చీఫ్,ఏఐసీసీ ఇంచార్జ్..**

హనుమకొండ, జూన్ 22: హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఆధ్వర్యంలో హంటర్ రోడ్డులోని డీ కన్వెన్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అవగాహన సదస్సు, ఓటర్ల జాబితా సవరణపై బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. వీరికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.

అనంతరం టీపీసీసీ అధ్యక్షుడు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన బీఎల్‌ఏల శిక్షణ సదస్సులో నేతలు పాల్గొని దిశానిర్దేశం చేశారు.

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ గారు మాట్లాడుతూ...

వరంగల్ నగరంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, దేశంలో ప్రజాస్వామ్య విలువలు ప్రమాదంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్లను జాబితాల నుంచి తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

గతంలో ఎన్నోసార్లు ఎస్ఐఆర్ ప్రక్రియలు జరిగినప్పటికీ, ప్రస్తుతం అమలు చేస్తున్న విధానం భిన్నంగా ఉందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు మించిన హక్కు మరొకటి లేదని, దానిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కనుసన్నల్లో ఎన్నికల సంఘం పనిచేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా భావిస్తున్న ముస్లింలు, ఎస్సీలు, ఎస్టీలు, గిరిజన వర్గాల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

పలు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ఓటర్ల జాబితా సవరణల కారణంగా ప్రతిపక్షాలకు నష్టం జరిగిందని పేర్కొన్న ఆయన, ప్రజా ఆగ్రహానికి గురైనప్పుడు ఎంతటి నాయకులైనా ఓటమిని తప్పించుకోలేరని హెచ్చరించారు.

ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారు మాట్లాడుతూ...

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో జరుగుతున్న బీఎల్‌ఏ-2 ఎస్ఐఆర్ ప్రక్రియను అత్యంత అప్రమత్తంగా నిర్వహించాలని ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సూచించారు.

ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు జాబితాలో కొనసాగేందుకు కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పనిచేయాలని కోరారు. ముఖ్యంగా పేద ప్రజలు ఈ ప్రక్రియలో మోసపోయే ప్రమాదం ఉన్నందున వారి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఎస్ఐఆర్ ప్రక్రియను ఉపయోగించి బీజేపీకి అనుకూలమైన ఓట్లను నిలుపుకొని, ఇతర వర్గాల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఇప్పటివ రకుఎస్ఐఆర్అమలైనరాష్ట్రాల్లోభారీ స్థాయిలో ఓటర్లపేర్లుతొలగించబడ్డాయని పేర్కొన్నారు.

ఎస్ఐఆర్ విషయంలో ఏమరపాటుగా ఉంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించిన ఆమె, ఎన్నికలు సమీపించిన తర్వాత ఓటు నమోదు చేసుకుంటామని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.

“మన ప్రభుత్వం ఉంది కాబట్టి అన్నీ సవ్యంగా జరుగుతాయని భావించడం పొరపాటు. ప్రతి కాంగ్రెస్ బీఎల్ఏ, ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించాలి. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలి” అని ఆమె పిలుపునిచ్చారు.

తన రాజ్యసభ స్థానానికి సంబంధించిన అంశాన్ని ప్రస్తావిస్తూ, “మొదట ఓట్లను చోరీ చేశారు. తర్వాత నా రాజ్యసభ సీటును చోరీ చేశారు. అవసరమైతే రాజకీయ పార్టీలను కూడా చోరీ చేసే పరిస్థితులు సృష్టిస్తున్నారు” అని విమర్శించారు.

బీజేపీకి రాజకీయ, ప్రజాస్వామ్య నైతిక విలువలు లేవని ఆరోపించిన ఆమె, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచి రాజకీయ లబ్ధి పొందేందుకు కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు.

ఈ సమావేశంలో దీూూ సదస్సు ఇంచార్జ్,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే ఖ= నాగరాజు,వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు రియాజ్,కుసురు పాషా,డీసీసీ అధ్యక్షులు వెంకట్రామ్ రెడ్డి,అయూబ్,టీపీసీసీ ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి లు దుద్దిళ్ల శ్రీనివాస్,నామిండ్ల శ్రీనివాస్ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,జుఎ శ్రీనివాస్ రావు,పార్టీ ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి ఓటును కాపాడాలి.. బీఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండాలి: మీనాక్షి నటరాజన్
ఓటు హక్కుపై దాడిని కాంగ్రెస్ తిప్పికొడుతుంది..
ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం వద్దు.. ఇంటింటికీ వెళ్లాలి..
ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే కుట్రలకు అడ్డుకట్ట వేయాలి..
అనుకూల ఓట్లను ఉంచి, ఇతర ఓట్లను తొలగించే యత్నం...
వరంగల్పశ్చిమ నియోజకవర్గ దీూూ అవగాహన,శిక్షణ సదస్సులో టీపీసీసీ చీఫ్,ఏఐసీసీ ఇంచార్జ్..
హనుమకొండ, జూన్ 22: హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఆధ్వర్యంలో హంటర్ రోడ్డులోని డీ కన్వెన్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అవగాహన సదస్సు, ఓటర్ల జాబితా సవరణపై బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. వీరికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.
అనంతరం టీపీసీసీ అధ్యక్షుడు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన బీఎల్‌ఏల శిక్షణ సదస్సులో నేతలు పాల్గొని దిశానిర్దేశం చేశారు.
పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...
వరంగల్ నగరంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, దేశంలో ప్రజాస్వామ్య విలువలు ప్రమాదంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్లను జాబితాల నుంచి తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.
గతంలో ఎన్నోసార్లు ఎస్ఐఆర్ ప్రక్రియలు జరిగినప్పటికీ, ప్రస్తుతం అమలు చేస్తున్న విధానం భిన్నంగా ఉందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు మించిన హక్కు మరొకటి లేదని, దానిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కనుసన్నల్లో ఎన్నికల సంఘం పనిచేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా భావిస్తున్న ముస్లింలు, ఎస్సీలు, ఎస్టీలు, గిరిజన వర్గాల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.పలు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ఓటర్ల జాబితా సవరణల కారణంగా ప్రతిపక్షాలకు నష్టం జరిగిందని పేర్కొన్న ఆయన, ప్రజా ఆగ్రహానికి గురైనప్పుడు ఎంతటి నాయకులైనా ఓటమిని తప్పించుకోలేరని హెచ్చరించారు.
ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ...
వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో జరుగుతున్న బీఎల్‌ఏ-2 ఎస్ఐఆర్ ప్రక్రియను అత్యంత అప్రమత్తంగా నిర్వహించాలని ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సూచించారు.
ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు జాబితాలో కొనసాగేందుకు కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పనిచేయాలని కోరారు. ముఖ్యంగా పేద ప్రజలు ఈ ప్రక్రియలో మోసపోయే ప్రమాదం ఉన్నందున వారి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు.
కేంద్ర ప్రభుత్వం ఎస్ఐఆర్ ప్రక్రియను ఉపయోగించి బీజేపీకి అనుకూలమైన ఓట్లను నిలుపుకొని, ఇతర వర్గాల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఇప్పటివరకు ఎస్ఐఆర్ అమలైన రాష్ట్రాల్లో భారీ స్థాయిలో ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయని పేర్కొన్నారు.ఎస్ఐఆర్ విషయంలో ఏమరపాటుగా ఉంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించిన ఆమె, ఎన్నికలు సమీపించిన తర్వాత ఓటు నమోదు చేసుకుంటామని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.
“మన ప్రభుత్వం ఉంది కాబట్టి అన్నీ సవ్యంగా జరుగుతాయని భావించడం పొరపాటు. ప్రతి కాంగ్రెస్ బీఎల్ఏ, ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించాలి. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలి” అని ఆమె పిలుపునిచ్చారు.
తన రాజ్యసభ స్థానానికి సంబంధించిన అంశాన్ని ప్రస్తావిస్తూ, “మొదట ఓట్లను చోరీ చేశారు. తర్వాత నా రాజ్యసభ సీటును చోరీ చేశారు. అవసరమైతే రాజకీయ పార్టీలను కూడా చోరీ చేసే పరిస్థితులు సృష్టిస్తున్నారు” అని విమర్శించారు.
బీజేపీకి రాజకీయ, ప్రజాస్వామ్య నైతిక విలువలు లేవని ఆరోపించిన ఆమె, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచి రాజకీయ లబ్ధి పొందేందుకు కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు.ఈ సమావేశంలో BLA సదస్సు ఇంచార్జ్,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే ఖ= నాగరాజు,వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు రియాజ్,కుసురు పాషా,డీసీసీ అధ్యక్షులు వెంకట్రామ్ రెడ్డి,అయూబ్,టీపీసీసీ ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి లు దుద్దిళ్ల శ్రీనివాస్,నామిండ్ల శ్రీనివాస్ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,EV శ్రీనివాస్ రావు,పార్టీ ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ములుగు డివిజన్‌లో మొబైల్ డీటీఆర్ ట్రాలీని ప్రారంభించిన సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ బి. భిక్షపతి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 22 06 2026** విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ ములుగు సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ డీటీఆర్ ట్రాలీని సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్) శ్రీ బి. భిక్షపతి గారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏదైనా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ (డీటీఆర్) ఫెయిల్ అయినా లేదా ఓవర్‌లోడ్ కారణంగా పనిచేయలేని పరిస్థితి ఏర్పడినా, కొత్త లేదా ప్రత్యామ్నాయ డీటీఆర్‌ను ఏర్పాటు చేయడానికి కొంత సమయం పడుతుందని తెలిపారు. అటువంటి అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఎక్కువసేపు లేకుండా ఉండేందుకు ఈ మొబైల్ డీటీఆర్ ట్రాలీలో అందుబాటులో ఉంచిన ట్రాన్స్‌ఫార్మర్‌ను తాత్కాలికంగా వినియోగించి వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించవచ్చని పేర్కొన్నారు.


ములుగు జిల్లాలోని మారుమూల, అటవీ మరియు గిరిజన ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాల సమయంలో వినియోగదారులకు త్వరితగతిన సేవలు అందించేందుకు ఈ మొబైల్ డీటీఆర్ ట్రాలీ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. దీనివల్ల విద్యుత్ సరఫరా పునరుద్ధరణ సమయం గణనీయంగా తగ్గి వినియోగదారుల ఇబ్బందులు నివారించబడతాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డివిజనల్ ఇంజనీర్/ఆపరేషన్ ములుగు శ్రీ కన్నా . రాజు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్/ఆపరేషన్ ములుగు శ్రీ ఎన్. వేణుగోపాల్, ములుగు డివిజన్ పరిధిలోని అసిస్టెంట్ ఇంజనీర్‌లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వారాసిగూడలో పోలీసులు సైబర్ నేరాల అవగాహనా కార్యక్రమం

వానాసిగూడ సోమవారం నాడు వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలు జరుగుతున్న తీరు మరియు సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన అటువంటి జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా చిలకలుగూడ ఏసీపీ కె.శశాంక్ రెడ్డి , వారాసిగూడ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు పంపే మెసేజ్లకు కానీ, వీడియో కాల్స్ కు కానీ ఎవరు స్పందించవద్దు, వారికి డబ్బులు పంపవద్దని సూచించారు. తమ తమత రాదు, వ్యక్తిగత సమాచారాన్ని గుర్తు తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని అన్నారు. నిర్ధారించుకున్న తర్వాతనే మీరు అవతలి వ్యక్తులకు డబ్బులు పంపించాలి. ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురి అయితే వెంటనే గోల్డెన్ అవర్లో 1930 కు కాల్ చేసి సమాచారం అందజేస్తే జీరో ఎఫైర్ నమోదు చేసి సంబంధిత పోలీస్ స్టేషన్ కి పంపుతామని అన్నాడు. తద్వారా ఎఫ్ఐఆర్ నమోదు అవుతుంది. డబ్బులు ఎవరైనా కోల్పోతే కోర్టు నిబంధనల మేరకు డబ్బులను తిరిగి ఇప్పించడానికి వీలవుతుంది, కనుక ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇతరులకు సైబర్ నేరాలు జరగకుండా అవగాహన కల్పించాలని అన్నారు.

## స్వయం ఉపాధి, జీవనోపాధి కార్యక్రమాల అమలులో వేగం పెంచాలి:: దివ్య దేవరాజన్, సీఈఓ, సెర్ప్



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 22** కలెక్టరేట్ సోమవారం హైదరాబాద్ నుంచి సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ అన్ని జిల్లాల కలెక్టర్లతో తెలంగాణ సమగ్ర జీవనోపాధి కార్యక్రమం, తెలంగాణ సామాజిక అభ్యున్నతి కార్యక్రమం అమలు పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు.




ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన లబ్ధిదారులకు జీవనోపాధి అవకాశాల కల్పన, ఉత్పాదక ఆస్తుల పంపిణీ, గ్రామస్థాయిలో కార్యక్రమాల అమలు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల అమలులో జిల్లా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

లబ్ధిదారుల కుటుంబాలకు ఆధార్ నమోదు, ఉపాధి హామీ జాబ్ కార్డులు, రేషన్ కార్డులు, గృహాల మంజూరు, ఆరోగ్య సేవలు, టీకాల కార్యక్రమాలు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, అప్రోచ్ రోడ్లు వంటి మౌలిక సదుపాయాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.వ్యవసాయం, పశుసంవర్ధక, ఉద్యానవన శాఖలతో సమన్వయం పెంచి కుటుంబాలకు బహుళ జీవనోపాధి అవకాశాలు కల్పించాలని, పశువైద్య శిబిరాలు, పోషకాహార తోటలు, వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు.

అటవీ ఉత్పత్తుల ఆధారంగా ఇప్పపువ్వు, తేనె సేకరణ, తేనెటీగల పెంపకం, వెదురు సాగు వంటి కార్యక్రమాలను ప్రోత్సహించి ఆదివాసీ కుటుంబాల ఆదాయాన్ని పెంపొందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.

ప్రత్యేకంగా ఆదివాసీ, అత్యంత వెనుకబడిన గిరిజన కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేసి ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డిఆర్డిఏ చంద్రశేఖర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శంగా నిలిచిన బూచినెల్లి సర్పంచ్



**జహీరాబాద్, జూన్ 22 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ మండలంలోని బూచి నెల్లి గ్రామ సర్పంచ్ అలిగే సునీత శ్రీనివాస్ ఆదర్శంగా నిలిచారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వారి కుమార్తె స్వీటీని పదవ తరగతిలో చేర్పించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మాణయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను ఇంగ్లీష్ మీడియంగా మార్చి విద్యా బోధనను అందజేస్తుందన్నారు. లక్షలు దోచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులను పంపకుండా ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్చాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజన వసతి, బ్రేక్ ఫాస్ట్, రాగి జావా ఉచితంగా అందజేస్తుందన్నారు. గ్రామంలో 15 మంది విద్యార్థులు ఒకేరోజు పాఠశాలలో చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శోభా హేమలత, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, శ్రీ పాల్ ,విజయ్ కుమార్, రమేష్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాలయ్య, సంజీవ్ కుమార్, గోపాల్ నర్సింలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం ఢీకొని మతిస్థిమితం లేని మహిళకు తీవ్ర గాయాలు



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 22**ఏటూరునాగారం-చిన్నబోయినపల్లి మధ్య రహదారి పక్కన ఓ మహిళ తీవ్ర గాయాలతో కనిపించడం కలకలం రేపింది. అటుగా వెళ్తున్న ప్రయాణికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మహిళను ఆస్పత్రికి తరలించారు. తనపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి అక్కడ వదిలి వెళ్లినట్లు బాధితురాలు తెలిపినట్లు స్థానికులు చెప్పారు. దీనిపై స్థానిక ఎస్సై మహేష్ దర్యాప్తు ప్రారంభించారు గాయపడిన మహిళ కన్నాయిగూడెం మండలం భూపతిపూర్ వాసిగా గుర్తించినట్లు తెలిపారు.

# ప్రజావాణికి వచ్చిన ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకోవాలి.

## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించకూడదు. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 22 06 2026** కలెక్టరేట్సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.



ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 78 దరఖాస్తులు రాగా,వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 35, పెన్షన్లకు 18, ఇతర శాఖలకు సంబంధించినవి 25 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు.




ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సీ హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్ డి ఓ కృష్ణవేణి, డి ఆర్ ఓ రవికుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి

రాజన్న సిరిసిల్ల మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లిలోని సిరిసిల్ల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా డైనింగ్ హాల్ కి వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా వారితో మాట్లాడారు. ఈరోజు ఏ ఏ ఆహార పదార్థాలు వడ్డించారో ఆరా తీశారు. మెనూ చార్ట్ పరిశీలించి.. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కిచెన్ గోదాంలో బియ్యం, పప్పులు ఇతర ఆహార పదార్థాలను నాణ్యతను పరిశీలించారు. ఎంతమంది విద్యార్థులు వచ్చారో ఆరా తీశారు. అనంతరం వసతి గదులను, టాయిలెట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.

# ప్రజావాణి సేవలు వినియోగించుకోవాలి...

## ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా ప్రజావాణి కార్యక్రమం:జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 22(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జిల్లా ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను ఓపికగా విని సంబంధిత అంశాలపై స్థానిక ఎస్.హెచ్.ఓ లతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకొని, ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు,ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మీ సమస్యలకు స్థానిక పోలీస్ స్టేషన్లలో పరిష్కారం దొరకనప్పుడు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి సేవలు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు,ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదులపై జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ప్రత్యేక పర్యాయవేక్షణ కొనసాగుతుందని, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు,ప్రజలకు త్వరితగతిన,పారదర్శకంగా న్యాయం అందించడమే సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు.



# అందోల్ నియోజకవర్గ స్థాయి టి వై జె ఎఫ్ ఆత్మీయ సమ్మేళనం

## టీ వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్,తనుగుల జితేందర్రావు,ఆదేశాల మేరకు

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 22 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా :**అందోల్ మండలం జోగిపేటలోని ముదిరాజ్ భవన్లో నిన్న ఆదివారం నాడు తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టీ వై జె ఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్, తనుగుల జితేందర్ రావు, ఆదేశాల మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, షేక్ మహబూబ్, ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులకు ఐడి కార్డులు, హెల్త్ కార్డులు,పంపిణీ చేయడంతో పాటు మెమెంటోలు, అందజేశారు. అలాగే అందోల్ నియోజకవర్గ నూతన కమిటీని పరిచయం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య





అతిథులుగా (టీ వై జె ఎఫ్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహబూబ్,
సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రమణి అశోక్, జిల్లా కార్యదర్శి కే నరేష్, పాలుగోన్నారు,జోగిపేట్ (టీ వై జె ఎఫ్ )నాయకులు మాట్లాడుతూ జిల్లాలో, నియోజకవర్గాల్లో జర్నలిస్టుల పట్ల జరుగుతున్న వివక్షను ఖండించారు అక్రిడిటేషన్, ఉన్నవారికే సమాచారం ఇవ్వడం, కార్యక్రమాలకు ఆహ్వానించడం,



చిన్న పత్రికలు మరియు చిన్న ఛానళ్లలో పనిచేస్తున్న విలేకరులను తక్కువగా చూడడం వంటి చర్యలను మానుకోవాలని కోరారుశ్రీ"మేము కూడా జర్నలిస్టులమే" చిన్న పత్రికైనా, చిన్న ఛానల్,అయినా ప్రజలకు సమాచారం అందించడంలో మా పాత్ర ఎంతో కీలకం అందరికీ సమాన గౌరవం, అవకాశాలు కల్పించాలి" అని వారు పేర్కొన్నారు"జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం (టి వై జె ఎఫ్ ) మరింత చురుకుగా పనిచేయాలని, విలేకరుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సమావేశంలోఅభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహబూబ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రమణి అశోక్, జిల్లా కార్యదర్శి కె. నరేష్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు యాదగిరి, టీ.ప్రకాష్, అందోల్ నియోజకవర్గ అధ్యక్షుడు జై.రాజు, ప్రధాన కార్యదర్శి ఎం.బుచ్చయ్య, ఉపాధ్యక్షుడు నాగరాజు, కోశాధికారి భాగయ్య,తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు....

# జియో మైసూర్ సంస్థ యందు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ సిరి

తుగ్గలి: తుగ్గలి మండల పరిధిలోని పగిడిరాయి గ్రామ సమీపంలో గల జియో మైసూర్ సంస్థ యందు సీఎం పర్యటనలో భాగంగా ఏర్పాట్లను కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సోమవారం రోజున పరిశీలించారు.ఈ సందర్భంగా ఈనెల 24న సీఎం పర్యటనలో భాగంగా బహిరంగ సభ ఏర్పాట్లను,వాహనాల రాకపోక ఏర్పాటులను,వాహనాల పార్కింగ్,హెలిప్యాడ్,నీటి వసతి,భద్రత తదితర వంటి మౌలిక సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలను తెలియజేశారు.సీఎం పర్యటనలో ఎటువంటి భద్రత లోపాలు లేకుండా పటిష్టమైన బందోబస్తు మరియు సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆమె అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఓబులేషు, తహసిల్దార్ రవి,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై బూత్ లెవెల్ ఏజెంట్లతో మంత్రి దామోదర్ రాజనర్సింహ అవగాహన సమావేశం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 22 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** ఆందోల్ నియోజకవర్గంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమంపై ఆందోల్, వట్పల్లి, పుల్కల్, చౌటకూరు, మండలాలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్స్ ( బి ఎల్ ఏ ) లతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ, నిన్న ఆదివారం నాడు సంగారెడ్డిలోని తన నివాసంలో, అవగాహన సమావేశం,నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్క



పౌరుడు ఓటరుగా నమోదు అయ్యేలా,బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు,ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను గుర్తించి సవరణలు చేపట్టేందుకు కృషి చేయాలని, అర్హులైన ఓటరు ఓటర్ల జాబితా నుండి తొలగింపు లేకుండా చూడాలన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటుహక్కుమూలస్తంభమన్నారు,మంత్రి దామోదర్ రాజనర్సింహ,ప్రతి ఓటరు తమ ఓటు హక్కుపై అవగాహన పెంపొందించే దిశగా బూత్ లెవెల్ ఏజెంట్లు కృషి చేయాలన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియపై ప్రతి ఏజెంట్ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, దాని ముఖ్య ఉద్దేశాలను ప్రజలకు వివరించాలని సూచించారు, ఓటర్ల జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేందుకు ఎన్నికల సంఘం చేపడుతున్న (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర ఎంతో కీలకమన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఈసమావేశంలో ఆందోల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ప్రజాప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# మేరా యువ భారత్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం విద్యార్థునీలకు సర్టిఫికెట్స్ అందజేస్తున్న అధికారులు




హైదరాబాద్ : మేరా యువ భారత్ (MY Bhara) హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాల ఆధ్వర్యంలో తెలంగాణ వారసత్వ శాఖ గుర్తింపు పొందిన చారిత్రక వారసత్వ ప్రదేశమైన రేమండ్స్ టూంబ్, మలక్‌పేట్‌లో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. యోగాచార్య గోరెంక నిత్యానంద మరియు యోగ గురువు తేజస్విని మార్గదర్శకత్వంలో పాల్గొన్న వారందరూ యోగా సాధన చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేరా యువ భారత్ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ (ఇన్‌చార్జ్) అన్వేష్ చింతల మాట్లాడుతూ... యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా యువజన అధికారి శశాంక్ రావుల తదిదరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులను పారదర్శకంగా పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న ప్రతి ఫిర్యాదును సత్వరంగా పారదర్శకంగా పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు.

ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా నిర్ణీత గడువులోపు చర్యలు పూర్తి చేయాలని సూచించారు,సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల వివరాలను తెలుసుకుని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు వినతులను పంపిస్తూ తగిన సూచనలు జారీ చేశారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు,ప్రజావాణిలో మహిళా మరియు శిశు, వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, గృహ నిర్మాణ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ శాఖ, కార్మిక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), వైద్య ఆరోగ్య శాఖ, ఇంటర్మీడియట్, వైద్య ఆరోగ్య, విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రెవెన్యూ శాఖ, డీఆర్‌డీఓ తదితర శాఖలకు సంబంధించిన వినతులు అందాయి. జిల్లాలో డివిజన్ వారీగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 57 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో జిల్లా కలెక్టరేట్‌లో 34,సంగారెడ్డి డివిజన్‌లో 12, ఆందోల్ డివిజన్‌లో 0, నారాయణఖేడ్ డివిజన్‌లో 1, జహీరాబాద్ డివిజన్‌లో 10 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు,ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి...

## మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి:జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ముఖ్యంగా యువత డ్రగ్స్ మరియు ఇతర వ్యసనాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును సురక్షితంగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు,అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న "నషా ముక్త్ భారత్ సప్తాహ్" కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రతీక్ జైన్ "నషా ముక్త్ భారత్ అభియాన్--వికసిత్ భారత్ కి పహచాన్" పోస్టర్‌ను ఆవిష్కరించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలు, సమాజం మరియు దేశ అభివృద్ధికి కూడా తీవ్ర ముప్పుగా మారుతుందని అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు,జూన్ 17 నుండి జూన్ 26 వరకు నిర్వహిస్తున్న "నషా ముక్త్ భారత్ సప్తాహ్ --2026" ద్వారా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించడం,యువతను వ్యసనాలకు దూరంగా ఉంచడం, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడడం ప్రధాన లక్ష్యమని తెలిపారు,మాదకద్రవ్యాల వ్యసనానికి గురైన వారికి సకాలంలో సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 14446 నేషనల్ డీ-అడిక్షన్ హెల్ప్‌లైన్ సేవలను అందుబాటులో ఉంచిందని, అవసరమైన వారు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్లు సంగీత,పాండు,జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. లలితా దేవి, డీఆర్‌డీఓ జ్యోతి, జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి,రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేందర్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలి. :: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 22 06 2026** కలెక్టరేట్‌సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధ్యక్షతన ఫుడ్ సేఫ్టీపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్న పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో ఆహార పదార్థాల తయారీ జరిగే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఆహార పదార్థాల తయారీలో పనిచేసే సిబ్బందికి ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

హాస్టళ్లలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ల నీటిని క్రమం తప్పకుండా పరీక్షించి, అవి భారత ఆహార భద్రత ప్రమాణాల సంస్థ నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా వీధి ఆహార విక్రయ కేంద్రాలను ప్రతి వారం కనీసం 10 నుండి 15 వరకు తనిఖీ చేసి, ప్రజలకు సురక్షితమైన ఆహారం అందేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం సంపత్ రావు, ఫుడ్ సేఫ్టీ అధికారి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలపై సమగ్ర నివేదికలు అందించాలి... జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 22(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర నివేదికలను శాఖల వారీగా సిద్ధం చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు,సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం అన్ని శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలును పర్యవేక్షించి, సమీక్షించేందుకు ప్రభుత్వం అన్ని జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించిందన్నారు,సంగారెడ్డి జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి డా. క్రిస్టినా జడ్ చోంగ్తు జిల్లాకు విచ్చేసి ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు,దీనిని దృష్టిలో ఉంచుకుని ఆయా శాఖలు తమ పరిధిలో గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో అలాగే వార్డులు, మున్సిపల్ పట్టణాల్లో నిర్వహించిన గ్రామ సభలు, ప్రత్యేక సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు తదితర కార్యక్రమాల పూర్తి వివరాలను సమగ్రంగా సిద్ధం చేసి సోమవారం సాయంత్రంలోపు సమర్పించాలని అధికారులను ఆదేశించారు,ప్రగతి ప్రణాళిక సభల సందర్భంగా ప్రజల నుంచి అందిన వినతులు, సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలు, శాఖల వారీగా థీమ్ ఆధారంగా అమలు చేసిన కార్యక్రమాలు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు చేకూరిన ప్రయోజనాలు, సాధించిన లక్ష్యాలు తదితర అంశాలను నివేదికల్లో స్పష్టంగా పొందుపరచాలని సూచించారు,ప్రజా పాలన లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నివేదికలు ఖచ్చితమైన సమాచారంతో సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు,ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పట్లూర్ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన మర్పల్లి ఎంపీడీవో




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జూన్ 22(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండలంలో పట్లూర్ ఎస్సీ బాలుర వసతి గృహం లో ఎంపీడీవో శాంత కుమారి మరియు గ్రామ పంచాయతీ సెక్రెటరీ అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు హాస్టల్లో మరమ్మతులు చేపట్టడానికి పై అధికార్లకు తెలియజేస్తానని ఎంపీడీవో తెలిపారు హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థుల సంఖ్యను పెంచాలని అవసరమైతే గ్రామాల్లోకి వెళ్లి పేరెంట్స్ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ బడి ప్రభుత్వ వసతి గృహము సౌకర్యాల గురించి తల్లితండ్రులకు వివరించి నాణ్యమైన విద్య వసతి గృహంలో మెనూ ప్రకారం భోజన వసతులు ఉంటాయని మరియు విద్యార్థులు ఒకరితో ఒకరు కలిసి పట్టుదలతో చదివి మంచి ర్యాంకులు సాధిస్తారని మరియు విద్యార్థులకు స్పెషల్ క్లాసులు ట్యూషన్ కూడా ఉంటుందని కమ్యూనిటీలో భరోసా ఇచ్చి విద్యార్థులను వసతి గృహంలో పెంచాలని వసతి గృహం అధికారి తుల్జారాంగౌడ్ కు తెలిపారు

# ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో వైద్య ఆరోగ్య శాఖ కీలక పాత్ర పోషిస్తుంది

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 22(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందించడంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. నూతన కార్యాలయం ద్వారా శాఖ కార్యకలాపాల నిర్వహణ మరింత సమర్థవంతంగా జరిగి ప్రజలకు వేగవంతమైన సేవలు అందుతాయని పేర్కొన్నారు,జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు,ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలిత దేవి కార్యాలయ సిబ్బంది ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.




# సమాజాన్ని మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి...

## జిల్లా వ్యాప్తంగా వారం రోజుల పాటు మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు

## జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 22(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జూన్ 26 అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా




వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు,ఈ కార్యక్రమాల ద్వారా యువత, విద్యార్థులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు,ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో యాంటీ డ్రగ్ పోస్టర్లను ఆవిష్కరించి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సమాజాన్ని మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ఎఆర్డీఎస్పీ నరేందర్,డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్బీ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు,ఎస్సై కావేరి, ఎస్–ఎన్వైఏబీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఆరోగ్యమే సేవల సామర్థ్యానికి పునాది

## ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఉచిత హెల్త్ ప్రొఫైల్ పరీక్షలు

## 200 మంది అధికారులు, ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు

## :: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 22 ములుగు** రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశాల మేరకు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, ములుగు జిల్లా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల కోసం ఉచిత హెల్త్ ప్రొఫైల్ పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హెల్త్ క్యాంపును పరిశీలించి వైద్య సిబ్బందితో వివరాలు తెలుసుకున్నారు.స్వయంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుని ఉద్యోగులు కూడా తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచిస్తూ ఆదర్శంగా నిలిచారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగులు విధి నిర్వహణలో ఎల్లప్పుడూ ఒత్తిడితో పనిచేయాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా ఉద్యోగులు మరింత సమర్థవంతంగా ప్రజలకు సేవలు అందించగలరని తెలిపారు. ఇటువంటి ఆరోగ్య శిబిరాలు ఉద్యోగుల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు ఉద్యోగులను ఆరోగ్య పరీక్షలు చేయించుకునేందుకు ప్రోత్సహిస్తూ ప్రత్యేక చర్యలు చేపట్టారు.ములుగు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైద్య బృందం ఆరోగ్య శిబిరంలో దాదాపు 200 మంది అధికారులు, ఉద్యోగులకు పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జీ, సంఘ నాయకులు పోలురాజు, కందుల జీవన్ కుమార్, మేడి చైతన్య, ఎం. ప్రకాష్ రెడ్డి, కొమురయ్య, రాజు, బి. యశ్వంత్, శిరీష, రఫీక్, శైలజ, ఎం. రాజు, జి. కృష్ణ ప్రసాద్, మహేష్, ఏవో రాజ్ కుమార్, బి. బాలయ్య, టి. సారంగపాణి, రహీం, సందీప్, తేజ, వరుణ్, సరిత, జైస్మిత, సాయి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు: మేడ్చల్ అదనపు కలెక్టర్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్ 22:**ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ మాలతి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలతో కలిసి అదనపు కలెక్టరు (106) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి: కలెక్టర్ మను చౌదరి




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్ 22:**బిఎల్ఓలు, బిఎల్ఎలు ఎన్యూమరేషన్ ఫారాలు ప్రతి ఇంటికి అందించేలా అన్ని పార్టీల ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు.

సోమవారం కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటు చేసిన ఆల్ పార్టీ మీటింగ్ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారాలు ఇంటింటికి అందించేలా చూడాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తయ్యేందుకు బిఎల్ఓలకు, బిఎల్ఎలకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఎలక్టరోల్ లిస్టు లోమ్యాపింగ్ కాని ఓటర్లు 1987 ముందుగా జన్మించిన వారు గుర్తింపు,1987 నుండి 2004 మధ్య జన్మించిన వారు తల్లి/తండ్రిది గుర్తింపు, 2004 తరువాత జన్మించిన వారు తల్లి, తండ్రులు ఇద్దరి గుర్తింపు కాపీలు జత చేసి బిఎల్ఓలు, బిఎల్ఎలు ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకోవాలని, మ్యాపింగ్ అయిన వాళ్లు సంతకం చేసి ఇస్తే చాలాని కలెక్టర్ వివరించారు. రెండు చోట్ల డబుల్ ఎన్రోల్ మెంట్ ఉన్న ఓట్లర్ల నోటీసులు జారీ చేసి, వారి అభ్యర్థన మేరకు ఒకచోట మాత్రమే ఉండేలా చూడాలన్నారు. ప్రతిరోజు సుమారు 30 ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయాలని, ఫారాలు పూర్తి చేసి అందించేందుకు ఒక వారం గడువు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com